## జగనన్న వసతి దీవెన కింద విద్యార్థులకు రూ.33.83 కోట్ల జమ : జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఉన్నత విద్యకు ప్రొత్సాహమిస్తు జగనన్న వసతిదీవెన కింద జిల్లాలో 35,447 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.33.83 కోట్లు జమచేశామని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా నార్పల్ బహిరంగ వేదిక నుంచి జగనన్న వసతీ దీవెన పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 9,55,662 మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.912.71 కోట్ల ఆర్థిక సాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కంప్యూటర్ బటన్‌నొక్కి నేరుగా బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టరుతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్ బాష, జడ్పీ డిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, ఎస్సీ సంక్షేమశాఖ డిడి చింతా మణి, బిసి సంక్షేమశాఖ అధికారి లక్ష్మీదేవి, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న వసతిదీవెన పథకం కింద ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థుల భోజనవసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాల్లో ఐటిఐ విద్యార్థులకు, రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్ మెడిషిన్ తదితర కోర్సులు అభ్యసించే విద్యార్థులకు రూ.20 వేల చొప్పున ఆర్థికసాయం అందిస్తుందన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 6036 మంది విద్యార్థుల తల్లులకు రూ.5,84,02,500లు, బనగానపల్లెలో 6453 మందికి రూ.6,12,45, 000లు, డోన్‌లో 5,152 మందికి రూ.4,85,60, 000, నందికొట్కూరులో 5326 మందికి రూ.5,07,07,500లు, నంద్యాల్లో 6066 మందికి రూ.5,83,05, 000లు, పాణ్యంలో 1800 మందికి రూ.1,70,52,500లు, శ్రీశైలంలో 4614 మందికి రూ.4,40,50, 000లు నేరుగా జమచేయడం జరిగిందన్నారు. ఈఆర్థికసాయాన్ని విద్యార్థులు చక్కగా సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని విద్యార్థులకు కలెక్టరు హితబోధ చేశారు. అనంతరం విద్యార్థుల తల్లులకు చెక్కును అందజేశారు.

## ఇంటర్ పరీక్ష.. ఫలితాలు విడుదల

- ఉమ్మడి కర్నూలు జిల్లా 8వ స్థానం
- మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం 56, రెండవ సంవత్సరం 66 శాతం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మొదటి, రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలు బుదవారం సాయంత్రం 6 గంటలకు విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం 5 గంటలకు విడుదల చేయాల్సి ఉండగా మంత్రి రాక అలస్యం కావడంతో 6 గంటలకు విడుదల చేశారు. జిల్లాలో రెండవ సంవత్సరం ఫలితాల్లో జిల్లాకు 10వ స్థానం లభించింది. 26,980 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగ 17,719 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.66శాతం సాధించారు. మొదటి ఏడాది పరీక్ష ఫలితాల్లో ఉమ్మడి కర్నూలు జిల్లా 8వ స్థానం లభించింది. మొదటిసంవత్సరం విద్యార్థులు 29,772 మంది పరీక్షకు హాజరవ్వగా 16,638 మంది ఉత్తీర్ణతసాధించి 56 శాతం సాధించారు. గత ఏడాది మొదటి సంవత్సరం 61 శాతం ఉత్తీర్ణత సాధించగా రెండవ సంవత్సరం 72 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈఏడాది ఫలితాలు తక్కువశాతంగా వచ్చాయి.గతంలో కంటే ఈఏడాది ఇంటర్ ఫలితాలు రెండు ఒకసారి విడుదల చేయడం విశేషం.పరీక్షల్లో బాలురకంటే బాలికలదే పైచేయిగా నిలిచింది. సప్లమెంటరీ పరీక్షలు మే 24 నుంచి జూన్ 1 వరకు నిర్వహించేందుకు మంత్రి అదేశాలు జారీచేసినట్లు ఆర్ఐఓ గురువయ్యశెట్టి తెలిపారు. ఫలితాలపై రీ వేరిఫికేషన్‌కు మే 6వ తేదిలోపు అప్లయి చేసుకోవాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 6 నుంచి జూన్ 9 వరకు నిర్వహిస్తారు. మే 3వ తేదిలోపు సప్లమెంటరీ పరీక్షలకు ఫీజు చెల్లించుకోవాలని పేర్కొన్నారు. తక్కువ ఫలితాలు వచ్చిన జిల్లాలపై రాష్ట్రస్థాయిలో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని ఆయన పేర్కొన్నారు.

# టిడిపి ప్రభుత్వంలో ప్రతిరైతును ఆదుకుంటాం..

- ప్రతిపంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం
- ఆదోనిలో మిర్చియార్డు ఏర్పాటు
- రైతులకు నారాలోకేష్ హామీలు
- మంత్రాలయం మండలంలోకి ప్రవేశించిన పాదయాత్ర
- అడుగుడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు





**ఒక్క సంవత్సరం ఓపిక పట్టండి టిడిపి ప్రభుత్వం ఖచ్చితంగా అధికారంలోకి వస్తుంది.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల సమస్యలు పరిష్కరిస్తాం అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రైతులకు హామీ ఇచ్చారు. నారాలోకేష్ యువగళం పాదయాత్ర బుధవారం మంత్రాలయం మండలంలోకి ప్రవేశించింది. కోసిగి మండలం దొడ్డి బెళగల్ మీదుగా మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామానికి పాదయాత్రగా వచ్చారు. పాదయాత్ర మార్గమధ్యంలో రైతులతో మాట్లాడారు. మిరప, పత్తి, ఉల్లి పంటలు సాగుచేసిన రైతులతో ముచ్చటించారు.తాము సాగుచేసిన పంటలకు గిట్టుబాటు ధర రావడం లేదంటూ రైతులు లోకేష్ దృష్టికి తీసుకెళ్ళారు.**

**మంత్రాలయం,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** పంటలకు గిట్టుబాటు ధరలతో పాటు రైతులకు అనేక రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు.గ్రామాల్లోని రైతులకు సాగు,తాగునీరు అందించి రైతులకు లాభసాటి వ్యవసాయం చేసేవిధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఆదోని పట్టణంలో మిర్చియార్డు నిర్మాణం చేపడతామన్నారు.టమోటా రైతులను ఆదుకోవడానికి జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామన్నారు.రైతులకు పంటనష్ట పరిహారం అందించి ఆదుకుంటామన్నారు.రైతుల మోటర్లకు మీటర్లు బిగిస్తే పగులగొట్టాలని రైతులకు పిలుపునిచ్చారు. రైతులకు టిడిపి పార్టీ అండగా ఉంటుందన్నారు. రచ్చుమర్రి గ్రామానికి చెందిన రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.టిడిపి పాలనలో గ్రామానికి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు పుష్కలంగా అందితే ప్రస్తుతం మోటర్లు పనిచేయక,నీరందక పంటలు పండడం లేదని చెప్పారు.వంక పక్కనే ఇంటిపట్టాలు మంజూరు చేయడంతో వరదల సమయంలో ముంపునకు గురయ్యే అవకాశం ఉందని వెల్లడించారు.

• వివరాలు 2లో

## శ్రీమఠం హుండీ ఆదాయం.. రూ.2.74 కోట్లు



**మంత్రాలయం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో ఏప్రిల్ నెలకు గాను రూ.2,74,33,740హుండీ ఆదాయం వచ్చినట్లు శ్రీమఠం మేనేజర్ ఎస్కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.ఇందులో బంగారు 71 గ్రాములు,వెండి 950 గ్రాములు భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు పేర్కొన్నారు.ఈ నగదును శ్రీమఠం బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు చెప్పారు.

## జిల్లాలో పలువురు డిఎస్పీలకు స్థానచలనం..

**కర్నూలు క్రైమ్,ఏప్రిల్,26,ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 77 మంది డిఎస్పీలకు ఏపి డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి స్థానచలనం కల్పించారు.ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో బి వెంకటరామయ్య కర్నూలు దిశ స్టేషన్ నుండి ఆళ్లగడ్డకు బి సీతారామయ్య గుంటూరు ఈస్ట్ నుండి ఎమ్మిగనూరుకు కె విజయ్ శేఖర్ చిత్తూరు ఎస్ సి ఎస్ టి సెల్ 1 నుండి కర్నూలు టౌన్ కు శ్రీని వాసులు అనంపురం దిశ స్టేషన్ నుండి పత్తికొండకు ఆదిరాజ్ రాణా రంపచోడవరం నుండి ఆదోనికు వై.శృతి ఆత్మకూరు నుండి శ్రీకాకుళంకు ఎ శ్రీనివాస రావు బాపట్ల నుండి ఆత్మకూరుకు బదిలీ ఆయిన వారిలో ఉన్నారు.

## మహానంది క్షేత్రంలో వార్షిక పుష్కరోత్సవం

**మహానంది, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ప్రముఖ శైవక్షేత్రమైన మహానంది క్షేత్రంలో వార్షిక పుష్కరోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేదపండితులు రవిశంకర్ అవధాని ఆలయ ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మామహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్షేత్రంలోని నందితీర్థం నందు పుష్కరిణిలో గురువారం వైశాఖశుద్ద సప్తమి ఉత్సవం నిర్వహించునట్లు తెలిపారు. కోనేటిలో స్నానం చేయడం వల్ల సంపూర్ణ పుష్కర స్నాన ఫలం, మోక్షం పొందవచ్చని వేదపండితులు తెలిపారు. గంగాదేవి స్వయంగా ఇక్కడికిచేరుకొని సంకల్పస్నానం అచరించి తనుశుద్ధిని పొందుతుందని స్వయంగా పురాణాలు, ఇతిహాసాలు చెబుతున్నాయని తెలిపారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే గంగానది పుష్కరాల స్నానం గంగ జన్మించిన స్థలంలో చేస్తే ఎంతటి పుణ్యఫలమో మహానంది క్షేత్రంలోని నంది తీర్థనం నందు వైశాఖశుద్ద సప్తమి రోజున చేసే స్నానం అంతటి పుణ్యఫలం లభిస్తుందని వేదపండితులు తెలిపారు. భక్తులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ అధికారులు తెలిపారు.





## రామ్‌కో సిమెంట్ మైనింగ్‌తో.. పంటలకు ముప్పు..!

- దుమ్ము దూళితో దిగుబడి పోతోంది ..
- బోర్లు ఎండి పోయో ప్రమాదం వుందంటూ రైతుల ఆందోళన
- మైనింగ్‌కు అనుమతులు లేకున్నా చేపడుతున్నారని ఆరోపణ
- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకవెళతామన్న రైతులు







**కొలిమిగుండ్ల మండలంలోని కల్వటాల పరిధిలో నిర్మితమైన రామ్‌కో సిమెంటు పరిశ్రమ చేస్తున్న మైనింగ్ కారణంగా తమ పంట పొలాలకు ముప్పు ఏర్పడిందనోలిమిగుండ్ల, కల్వటాల గ్రామానికి చెందిన రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పంట పొలాల మధ్య నిత్యం వందలాది టిప్పర్లు తిరుగుతున్న కారణంగా పంటలపై పెద్ద ఎత్తున దుమ్ము చేరి, పూర్తిగా దిగుబడి పడిపోవడంతో లక్షలాది రూపాలయలు నష్టపోయామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా సర్వే నెంబర్ 121, 122, 123లలో మైనింగ్ చేపడుతుండడంతో తమ పంటలకు పూర్తి స్థాయిలో ముప్పు ఏర్పడిందని అన్నదాతలు నిరసన వ్యక్తం చేశారు.**

**కొలిమిగుండ్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** కల్వటాల, కొలిమిగుండ్ల గ్రామాలకు చెందిన రైతులు పుల్లయ్య, చెన్నారెడ్డి, శ్రీకాంతరెడ్డి, నారపరెడ్డి, పుల్లారెడ్డి, నాగేశ్వరరెడ్డి, రామేశ్వర రెడ్డి, రామక్రిష్ణ, రామ్మోహన్ తదితరులు మంగళవారం మైనింగ్ ప్రాంతం వద్దకు వెళ్లి పరిశీలించారు. సుమారు 20అడుగులకు పైగా రంధ్రాలు తవ్వి ఘాతాలు పేల్చుతున్న కారణంగా బోరు బావుల్లో నీరు లేకుండా ఎండి పోయో ప్రమాదం ఎర్పడిందని రైతులు వాపోయారు. పేళుళ్ల కారణంగా పెద్ద ఎత్తున దుమ్ము పంటలపై చేరుతోందని వాపోయారు. మైనింగ్ చేస్తున్న ప్రాంతం చుట్టూ రైతులు చీనీ, మిరప, వరి, జామ, నూగు, బత్తాయి తదితర పంటలు సాగుచేశారని రైతులు ఆవేదన చెందుతున్నారు. రామ్‌కో పరిశ్రమ యజమాన్యం నిభంధనలకు విరుద్దంగా దుమ్ము, దూళి, లేపుతో అక్రమంగా మైనింగ్ చేస్తూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందని రైతులు ఆరోపిస్తున్నారు. పొలాలను కొనుగోళు చేయకుండా. నిభంధనలు ఎమాత్రం పాటించకుండా రైతుల నోట్లో మట్టి కొట్టడం తీవ్ర అన్యాయమని వారు వాపోతున్నారు. రామ్‌కో నిభంధనలు పాటించని వైనాన్ని, రైతులకు చేస్తున్న అన్యాంపై జిల్లా కలెక్టర్‌ను కలిసి పిర్యాదు చేస్తామని రైతులు పుల్లయ్య, చెన్నారెడ్డి, పుల్లారెడ్డి తదితరులు పెర్కొన్నారు. మరోవైపు సేల్ మినరల్ పర్మిట్లు లేకుండానే రామ్‌కో ముడి సరుకును తరలిస్తున్నారని రైతులు పుల్లయ్య, చెన్నారెడ్డి, రామేశ్వరరెడ్డి, నారపరెడ్డి, శ్రీకాంతరెడ్డి, తదితరులు ఆరోపించారు. దీనిపై కూడా కలెక్టర్‌కు పిర్యాదు చేస్తామని అన్నారు.

## అకాల వర్షం వల్ల.. మిరప రైతుకు నష్టం..!

- దాదాపు రూ.50 లక్షల పంట నీటిపాలు



**గోనెగండ్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** అకాల వర్షాలకు మిరప రైతులను నష్టాల ఊబిలో కురుకు పోయేలా చేసింది. బుధవారం తెల్లవారుజామున గోనెగండ్ల మండలంలోని భారీ వర్షం కురిసింది.దీంతో పంట పోలాల్లో అరబోసుకున్న మిరప పంట గాజులదిన్నె వాగు నీటిలో కొటుకు పోయింది.దీంతో కులుమాల గ్రామం రైతులు లబోదిబో మంటున్నారు. కులుమాల గ్రామలంలో ఖాజా, రాజేష్, చంద్ర,కురువ లింగన్న,నడిపి రంగన్న, ఆనంద్, నాగన్న, రంగస్వామి లతో పాటు మరో 12 మంది మంగళవారం రైతులు మిరప పంటను తమ పోలాల్లో అరబోసుకున్నారు. అయితే రాత్రి అకాల వర్షం కురియడంతో దాదాపు రూ.50 లక్షల విలువ చేసే పంట వర్షంపునీటిలో కొట్టుకు పోయింది. దీంతో రైతులు లబోదిబో మంటున్నారు.కష్టపడి పండించిన పంట నీటి పాలు కావడంతో అప్పుల ఏలా కట్టాలి అంటు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అదుకోవాలని కోరారు.



## పొంగి పోర్లుతున్న వాగులు వంకలు.. 65.0ఎంఎం వర్షం :

గోనెగండ్ల మండల పరిధిలోని పలు గ్రామాల్లో వాగులు వంకలు బుధవారం తెల్లవారు జామున కురిసిన వర్షంకు పొంగిపొర్లుతున్నాయి. హంద్రీపరివాహక ప్రాంతాలైన ఆలూరు,ఆదోని,ఆస్పరి తదితర ప్రాంతాల్లో వర్షం ఎక్కువగా కురియడంతో అగ్రహారం హంద్రీకి,గంజహళ్ళి మల్లెల వంకకు పెద్దఎత్తున వరత నీరు చేరింది. మల్లెల వంక వాగు ఒక్కసారిగా పొంగి పొర్లింది.దీంతో గంజహళ్లి నుంచి బైలుప్పల,తెర్నెకల్లు,అగ్రహారం గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.అలాగే ఈదురుగాలులకు గోనెగండ్ల నుంచి ఐరన్‌బండకు వెళ్లే రహదారిలోని చెట్లు నేలకొరిగాయి.దీంతో రహదారి వెంట రాకపోకలకు ఇబ్బంది కలిగింది.గోనెగండ్లలో మూడు విద్యుత్ స్థంబాలు కూలిపోవడంతో మంగళవారం రాత్రి నుంచి బుధవారం మధ్యహ్నం వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడింది.

**: గోనెగండ్లలో 65 ఎంఎం వర్షం :** మండల కేంద్రమైన గోనెగండ్లలో బుధవారం తెల్లవారు జామున 65.0 ఎంఎం వర్షం కురిసినట్లు అధికారులు తెలిపారు.బుధవారం తెల్లవారు జామునుంచి ఉదయం వరకు వర్షం కురిసింది.ఈవర్షం రైతులు పత్తి విత్తనాలు విత్తుకునేందుకు ఉపయోగపడుతుందని రైతులు తెలుపుతున్నారు.



# అకాల వర్షంతో నష్టపోయిన.. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి





**బనగానపల్లె, ఏప్రిల్26, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలో బుధవారం తెల్లవారు జామున కురిసిన అకాల వర్షానికి మండలంలో పంటలు సాగుచేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు.ఇందులో భాగంగానే మండలంలోని చిన రాజుపాలెం తండాకు చెందిన మాజీ ఎంపిటిసి పెద్దస్వామి నాయక్ తనయుడు, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఈశ్వర్ నాయక్ సాగుచేస్తున్న 10ఎకరాల్లోని మామిడి పంట దెబ్బతినింది.బలంగా వీచిన ఈదురు గాలులతో మామిడిచెట్ల కొమ్ములు వీరగడంతోపాటు కోతదశకు వచ్చిన మామిడి కాయలు నేలరాలిపోయి రైతుకు అపార నష్టం వాటిల్లిందని బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా ఈశ్వర్ నాయక్ మాట్లాడుతూ బుధవారం తెల్లవారుజామున కురిసిన వర్షం కారణంగా రైతులు వేసిన వరి,మొక్కజొన్న పంటలు నేలకొరిగాయని అలాగే కోత దశకు వచ్చిన మామిడి కాయల నేలరాలి రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.గాలి వానతో కూడిన అకాల వర్షం వల్ల రైతులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు తెలిపారు.పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతులు కోరుతున్నారు.

### పగిడ్యాల మండలంలో భారీవర్షం - 60.8 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదు



**పగిడ్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలో బుధవారం తెల్లవారు ఝామున భారీవర్షం కురిసింది. అకాలంగా వర్షం కురువడవతో ఒక్కసారి రైతులు, ప్రజలు విస్మయం చెందారు. ఎండలకు ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో భారీ వర్షంపడటం ఊరట కలిగించినప్పటికీ అకాలవర్షం పడటం వల్ల మొక్కజొన్న, వరిధాన్యం తడిసిపోవడంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.60.8 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు అయినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. భారీగా కురిసిన వర్షానికి మండల విద్యాశాఖాధికార్యాలయం, వెలుగు కార్యాలయం, సచివాలయం చుట్టూ వర్షంనీరు చేరుకోవడంతో జలమయం అయ్యాయి. దీంతో అయా శాఖలకు చెందిన అధికారులు,సిబ్బంది కార్యాలయాలలోకి వెళ్లేందుకు ఇబ్బందికి గురికావడం జరిగింది. అదేవిధంగా రైతులు మొక్కలు, వరిధాన్యం నూర్పిడిచేసి అరబెట్టుకున్నారు. అయితే అకాలంగా భారీ వర్షం కురువడంతో ధాన్యం తడిసి పోయాయి. దీంతో రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన రైతులను ప్రభుత్వం అదుకోవలసిన అవసరం ఎంతైనావుందనీ రైతుసంఘాల నాయకులు కోరుతున్నారు. వేసవిని అనంతరం వర్షకాలం వస్తుందికావున ప్రభుత్వకార్యాలయాలచుట్టు కొద్దిపాటికి వర్షం నీరు నిల్వ వుండటం వల్ల ఇబ్బందులకు గురికావలసి వస్తుంవి కావున మందుచూపుతో ఆయా కార్యాలయాలు జలమయ కాకుండా తగిన చర్యలు తీసుకోవలసని అవసరం ఎంతైనావుంది.



## ఎమ్మిగనూరులో దంచికొట్టిన వర్షం.!

- ఉరుములు,మెరుపులతో గంటన్నర పాటు భారీ వర్షం
- వర్షం కారణంగా విద్యుత్ అంతరాయం
- నీటమునిగిన పలు కాలనీలు
- అకాల వర్షంతో కంటతడి పెడుతున్న రైతులు



**ఎమ్మిగనూరు క్రైం, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరులో అకాల వర్షం దంచికొట్టింది. ఒకవైపు రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు మరోవైపు ఉరుములు, మెరుపులతో వర్షం. వాతావరణంలో చోటు చేసుకున్న అనూహ్య మార్పులు..రైతన్నలను కంటతడి పెట్టించాయి. పలుచోట్ల పగలనకా, రేయనకా రెక్కలు ముక్కలు చేసుకొని పండించిన పంట నీటిపాలైంది. వేల రూపాయలు పెట్టుబడి వర్షార్పణమైంది. బుధవారం అర్థ రాత్రి రెండు గంటలకు అతి భారీ ఉరుములు, మెరుపుల శబ్దంతో వర్షం దంచికొట్టింది. దీంతో 11 సెంటి మీటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు. గంటన్నర పాటు అధిక శబ్దాలతో ఉరుములతో కురిసిన వర్షానికి భయాందోళనకు గురయ్యారు. అంతేకాకుండా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో దోమలతో తెల్లవారు జాము వరకు జాగరణ చేయడం జరిగింది. భారీ వర్షానికి గుడికల్ చెరువు పొంగి పొర్లడంతో పొలాల్లోకి నీరు చేరింది. దీంతో చేతికి వచ్చిన పంట పూర్తిగా నీటిపాలైయిందని రైతులు కంటతడి పెడుతున్నారు. నష్ట పోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకొవాలని రైతులు కోరుతున్నారు. అంతేకాకుండా వ్యవసాయ మార్కెట్ కమిటిలో విత్తనాలు తడిసిముద్దయ్యాయి. పట్టణంలోని డ్రైనేజీలు పొంగిపోర్లి రోడ్లన్నీ జలమయ్యాయి. శిల్పా కాలనీలో గల సాయినగర్, రిలయన్స్ పెట్రోల్ బంక్, మునెప్ప నగర్, శివన్న నగర్, మాలగేరి, బుడగ జంగాల కాలనీ, లక్ష్మీపేట కాలనీలన్నీ జలమయమయ్యాయి.

## గ్యాస్ డెలివరీ 5 కిలోమీటర్లుకు ఉచితం దాటితే.. చార్జిలు చెల్లించాల్సిందే?

**కోవెలకుంట్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** గ్యాస్ వినియోగదారులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెనుబారము మోసుతునే ఉన్నాయి. ప్రస్తుతము గ్యాస్ అనేది నిత్యావసర వస్తువుల్లో ముఖ్యమైనది కావవడముతో ప్రభుత్వాలు ఎంత పెంచిన కొనక తప్పడము లేదు. ఉచితమని వివిధ పథకాల రూపముతో డబ్బులు పంపినీ చేస్తునే మరో చేతితోప్రజల ముక్కుపిండి అన్ని విదాల చార్జ్జిలు వసూలు చేస్తునే ఉన్నారునిన్నటి వరకు గ్యాస్ డెలివరి ఎలాంటి చార్జ్జిలు లేవని నమ్మబలికి ప్రభుత్వాలు నేడు ఉచితమనే కేవలము 5కిలో మీటర్ల వరకు మాత్రమే అంటు పిడు వేసింది. ఈగ్యాస్ సిలెండర్ల డెలివరీ చార్జిలపై విమర్శలు నానాటికి అదికము అవుతున్న నేపద్యములో ప్రభుత్వం కీలక అదేశాలు జారీ చేసింది. ఈ అదేశా ప్రకారము మొదటి 5కిలో మీటర్ల వరకూ ఎలాంటి చార్జిలు వసూలు చేయ్యరని ఉత్వర్వులు పేర్కొన్నారు. అయితే 5కిల్లో మీటరుల్దాగటితే ఖచ్చితంగా చార్జిలు వసూలు చేస్తారని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ సిలెండరు డెలివరీ చార్జిలు వసూలు వ్యవ హారముపై డీలర్లు వినియోగదారులను డెలివరీ చార్జిల పేరుతో దోచుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడము లేదనే అరోపనులు వస్తున్నాయిఈ నేపద్యములో ప్రభుత్వంకీలక నిర్ణయము తీసుకుంది. ఎపి గ్యాస్ డెలివరీ దోపిడినీ అరికట్టదానికి ప్రభుత్వంతా. తాజాగా చార్జీల్ని నిర్ణయించింది ఈమేరకు రాష్ట్ర పౌరసరఫరాల శాక కమీషనరు ఓ ప్రకటన విడుదల చేసినట్టు సమాచారము, ఇందులో 5కిల్లో మీటర్ల వరకు డెలివరీ చార్జిలు ఉచితము 5నుండి 15కిలోమీటర్ల దూరాన్కిఇ కేవలము రూ 20రూపాయలు మాత్రమే చార్జివసూలు చేయాలిని ఉత్వర్వులో అదేశాలు జారీ చేశారుగ్యాస్ ఏజెన్సీ 15కిల్లో మీటర్లు దాటితే మాత్రమే రూ 30వసూలు చేసుకోవచ్చయని అదేశించారు.



సిలెండరును స్థానికంగా డెలివరీ చేసిన కూడా చార్జిల వసూలు చేస్తే మాత్రమునిర్ణయాలు వేరేవిదముగా ఉంటయని చెప్పారు. అలాగే సిలెండరు డెలివరీ రశీదు మీద కిల్లో మీటర్లను బట్టి ఖరీదు ఉంటుందని అంత కంటే ఎక్కువ మొత్తం వసూలు చేస్తే పిర్యాదు చేయాలని సూచించారు.

## టిడిపి ప్రభుత్వంలో ప్రతిరైతును ఆదుకుంటాం

**(మొదటి పేజీ తరువాయి) :** గ్రామంలో సిసి రోడ్లు, వీధిలైట్లు వేయడ ం లేదన్నారు. తుంగభద్ర నది పక్కలోనే ఉన్నా ఇసుక దొరకడం లేదని లోకేష్‌కు తెలిపారు. ఇందుకు లోకేష్ స్పందిస్తూ వైసిపి ప్రభుత్వం చేపట్టాక లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలన్నింటినీ పాడుబెట్టిందన్నారు. టిడిపి ప్రభుత వ్ంలో గ్రామీణ ప్రాంతాల్లో 25 వేల కి.మీ సిసి రోడ్లు, 30 లక్షల తాగునీటి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో కర్నూలు జిల్లాలో ఎత్తిపోతల పథకాలు పాడుబడ్డాయన్నారు. తుంగభద్ర ఎల్ఎల్‌సి ద్వారా సాగునీరు సరిగా అందని 51వేల ఎకరాలకు గురురాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా 9 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలను టిడిపి హయాంలో చేపట్టామన్నారు. కరెంటు బిల్లులు కట్టలేని చేతగాని దద్దమ్మ జగన్ ప్రాజెక్టులు కడతామంటే ఎలా నమ్మాలి అంటూ ప్రశ్నించారు. లోకేష్ పాదయాత్రకు ప్రజలు, రైతులు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో మాజీ కేంద్రమంత్రి సూర్యప్రకాష్‌రెడ్డి, మాజీమంత్రి భూమా అఖిలప్రియ, టిడిపిఇంఛార్జ్ తిక్కారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, యువనాయకులు దివాకర్‌రెడ్డి, నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ పన్నగ వెంకటేష్, చావడి వెంకటేష్, గోపాల్‌రెడ్డి, మాధవరం అమర్‌నాథ్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, డిఎస్‌పి వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో అవినీతిని అరికట్టాలి

**కౌతాళం, ఏప్రిల్26, ప్రభాతవార్త ;** వెలుగు కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని మండలంలోని కరణి గ్రామానికి చెందిన రత్న గ్రామ సంఘం సభ్యులు అన్నా రు. ఈ మేరకు గురువారం వారు కౌతాళంలోని వెలుగు కార్యాలయం ముందు



వెలుగు కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని అరికట్టాలని బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం సీసీ వెంకటేశులకు మెమోరాండం అందజేశారు. 2022 జనవరి 7వ తేదీన మా సంఘం అప్పును మొత్తం రూ.62 వేలు బ్యాంకులో మా ఖాతాకు జమ చేయడం జరిగిందన్నారు. ఆ డబ్బులను గతంలో ఉన్న సీసీ హేమంత్‌కుమార్, వీవోఏ శ్రీరాములు, ఇద్దరు కలిసి రూ.40 వేలు శ్రీనిధి ఖాతాకు బదిలీ చేశారన్నారు. రత్న సంఘం అప్పు ఇప్పటికీ రూ.22 వేలు అప్పుగా ఉన్నట్లు చూపుతున్నారన్నారు. తాము శ్రీనిధి కింద అప్పు తీసుకోవాలనుకుంటే మీ పాత బకాయి చెల్లిస్తే శ్రీ నిధి లోన్ మీకు వస్తుందని సీసీ, వీఓఏ మాకు చెప్పడంతో తాము మొత్తం అప్పు చెల్లించడం జరిగిందన్నారు. నిలదీస్తే మీ డబ్బులను శ్రీనిధికి బదిలీ చేశామని, తొందరలోనే మీ అప్పు చెల్లిస్తామని శ్రీరాములు ఒప్పుకోవడం జరిగిందన్నారు. రత్నగ్రూపు సభ్యులు ఉరుకుందమ్మ, నాగలక్ష్మి, నరసమ్మ, లక్ష్మి, తాయమ్మ, సుశీలమ్మ, ఈరమ్మ, ఉలిగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి**

**బేతంచెర్ల, ఏప్రిల్26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆర్‌కొత్తపల్లె, ఆర్ బుక్కాపురం



గ్రామాల్లో బుధవారం స్థానిక నాయకులు మునేశ్వరరెడ్డి, బుగ్గన చంద్రారెడ్డి, గోరుమానుకొండ సర ్పంచ్ కోడె వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలతో మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి దేశంలో ఎక్కడాలేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని వారన్నారు. పుట్టిన బిడ్డ నుండి పండు వృద్దుల వరకు అనేక రకాల సంక్షేమ పథకాలతో ప్రభుత్వం ఆదుకుంటుందని ఎంపిపి అన్నారు. కార్మిక, కర్షక వర్గాలకు, యువతకు అన్ని రకాలుగా పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. మహిళల పక్షపాతిగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ఇలాంటి మనకోసం పనిచేసే ప్రభుత్వాన్ని సాధారణ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఆయన కోరారు. ప్రతిపక్షాలు చెప్పే కల్లబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎద్దులన్న, తిరుమలేశ్వరరెడ్డి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి

**- డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య**

**హొళగుంద, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డిఎంఅండ్‌హెచ్ఓ రామగిడ్డయ్య అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెరణికి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో నీరు, డ్రైనేజీలు తదితర సమస్యలు ఎక్కువగా ఉన్నాయని దీనిపై పంచాయతీ అధికారితో చర్చించి గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. అలాగే గ్రామంలో విరేచనాలు, వాంతులతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇలాంటి పునరావృతం కాకుండ సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆశావర్కర్లు మరియు ఏఎన్ఎంలకు సూచించారు. గ్రామంలో పంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఎండలు ఎక్కువగా ఉండడం వలన ఉదయం 11గంటల నుంచి మద్యాహ్నం 3గంటల వరకు పిల్లలు, వృద్దులు ఇంటి నుండి బయటకు రాకూడదన్నారు. ఈ కార్యక్రమంలో హొళగుంద పిహెచ్‌సి వైద్యులు న్యూటన్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 137 మేడేను జయప్రదం చేయండి

**: ఐ ఎఫ్ టీ యూ నగర కార్యదర్శి సురేష్ నాయక్**

**కర్నూలు ఏప్రిల్, 26, ప్రభాతవార్త ః**

137వ మేడే ను జయప్రదం చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టీ యూ) నగర కార్యదర్శి సురేష్ నాయక్ పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక కర్నూల్ పట్టణంలో గోకారి భవన్ నందు మేడే కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ నగర కార్యదర్శి సురేష్ నాయక్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి రమేష్, మాట్లాడుతూ కార్మికవర్గం తరతరాలుగా పోరాడి సాధించుకున్న హక్కులు, సౌకర్యాలు, రాయితీలను మోడీ- షాల ప్రభుత్వం రద్దుచేయడం దుర్మార్గమని ఆరోపిం చారు. 44 చట్టాలను నాలుగు కోడ్ లు గా మార్చి, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలు చేశారని విమర్శించారు. ఇప్పుడున్న కార్మిక చట్టాలు అమలు చేయాలనీ, హమాలీ, అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం "మేడే" పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఏ హక్కులు లేని పరిస్థితుల్లో 137 మొట్టమొదటిసారి కార్మికులకు 8 గంటలు పనికి చట్టబద్ధంగా హక్కులు కావాలని ఆయన గుర్తు చేశారు, నేటి ప్రభు త్వాలు ఆ హక్కులను తొలగించి వేస్తున్నారని ఆయన విమర్శించారు. రానున్న "మేడే" కార్మిక దినోత్సవ సం దర్భంగా కార్మికులంతా ఐకమత్యంతో ప్రాథమిక దినోత్సవ వేడుకలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 సంవ త్సరాలు గడుస్తున్నా ప్రజలకు ఉద్యోగం ఉపాధి భద్రత కల్పించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్రంగా విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను అమలు చేయాలని అసంఘటిత రంగ కార్మికులకు మోటార్ వర్కర్స్ కు, ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేసి ఎ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ జిల్లా నాయకులు సామెల్, మహేష్, ప్రగతిశీల ఆటో మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ నగర కార్యదర్శి దేవేంద్ర గౌడ్, చిన్న, రాము, ప్రభాకర్ లోకేష్, పీ డీ ఎస్ యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మొదలైన వారు పాల్గొన్నారు.



## మండ్లెం రైతులకు నాగటూరు ఎత్తిపథకం నుండి సాగునీరు ఇవ్వాలి



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,26 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం మండ్లెం, భాష్కారాపురం గ్రామాల రైతులకు నాగటూరు ఎత్తిపోతల పథకం రెండవ విద్యుత్ మోటర్ నుండి సాగు నీరు ఇవ్వాలని సిపిఐ జిల్లా నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. బుదవారం రైతు సురేష్ ఆధ్వర్యంలో మండ్లెం గ్రామంలో రైతులు జలదీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రమేష్ మాట్లాడుతూ శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో సర్వం కోల్పోయిన మండ్లెం, భాష్కారాపురం గ్రామాల రైతుల పొలాలకు ఎత్తిపోతల పథకం నీటిని అందిచాలని కోరారు. రెండు గ్రామాల మధ్యలో దాదాపు రెండు వేల ఎకరాల భూములకు సాగునీరు లేక బీడు భూములుగా మారుతున్నాయన్నారు. నందికొట్కూరు నియోజక వర్గం రైతులకు సాగునీరు ఇవ్వకుండ పాలకులు నోట్లో మట్టి కొట్టారన్నారు. త్యాగం చేసిన రైతులకు అన్యాయం చేస్తున్నారన్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నాగటూరు లిఫ్ట్ ద్వారా లక్ష్మాపురం కాల్వ పొడువు చేసి సాగునీరు అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎత్తిపోతల పథకం నుండి రైతులకు సాగునీరు అందించకపోతే ఉద్యమాన్ని ఉధ ృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సురేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ,రాయలసీమ విద్యార్థి నాయకులు శేఖర్ నాయుడు, రైతులు ప్రసాదు, దాసు, ఈశ్వరయ్య, చిన్న వెంకటేశ్వర్లు, ప్రభుదాస్, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదోనిలో నేటి నుంచి సెలూన్‌లు బంద్

**- నిరసన దీక్షలు ప్రారంభం**

**- కడుపులు కొడుతున్న ఇతర కులస్థుల నుంచి రక్షించండి**

**ఆదోనిలీగల్, ఏప్రిల్26, ప్రభాతవార్త ;** ఇతర కులస్థులు మా మంగళి కులవృత్తిని చేపడుతూ మా కడుపులు కొడుతున్నారని, నాటి నుంచి వచ్చిన మా మంగళి కులవృత్తికి ఎవరైనా అడ్డం వస్తే సహించేది లేదని నాయిబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గౌడిఈరన్న, గౌరవాధ్యక్షులు రంగస్వామిలు అన్నారు. బుధవారం మంగళ ఆంజనేయస్వామి ఆలయం ముందు నిరసన దీక్షలు చేపట్టారు. వేరే ప్రాంతాల నుంచి వ్యక్తులను తీసుకొచ్చి షాపులు నడిపించడం సబబు కాదన్నారు. మంగళి పని మాకుల హక్కు అన్నరు. ఇతర కులస్థులు మా మంగళి పని చేపట్టకూడదని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం, పాలకులు స్పందించి మాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు నాగరాజు, సెక్రటరీ ఈరన్న, జాయింట్ సెక్రటరీ గోవిందరాజులు, సంఘపెద్దలు బసవరాజు, సత్య, రంగస్వామి, క్రిష్ణ, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.బోయినపల్లిలో నేడు అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**- పాల్గొననున్న ప్రముఖులు...**

**వెల్దుర్తి, ఏప్రిల్26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎస్.బోయినపల్లి గ్రామంలో ఈనెల27న గురువారం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని గ్రామ వైకాపా నాయకులు నర్సింగ్ అశోక్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహదాత నర్సింగ్ ప్రభాకర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ నర్సింగ్ శివజ్యోతితో కలిసి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎస్సీ కమీషన్ ఛైర్మెన్ మారుమూడి విక్టర్‌ప్రసాద్, పత్తికొండ ఎమ్మెల్యే కంగాటిశ్రీదేవితో పాటు ప్రత్యేక అతిథులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, దళిత సంఘాల నాయకులు పాల్గొంటున్నారన్నారు.



## రైతులు మట్టినమునా పరీక్షలు చేయించుకోండి -ఏఓ అక్బర్‌బాష

**వెల్దుర్తి, ఏప్రిల్26, ప్రభాతవార్త :** రైతులు మట్టినమునా పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి ( ఏఓ)అక్బర్‌బాష తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మీ గ్రామాల్లోని ఆర్‌బికెలలో రైతుల పొలాల మట్టినమునాలను సేకరించడం జరుగుతుందన్నారు. రైతులకు తమ పొలంలో ఉన్న పోషకాల గురించి తెలియజేస్తామన్నారు. వాటికి తగ్గ ఎరువులను వాడుకోవాలని ఏఓ రైతులకు సూచించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 8179060580, 8639708658, 9014146445 అనునెంబర్‌లకు సంప్రదించాలన్నారు.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**- పలువురు క్రీడాకారులకు క్రికెట్ కిట్లు పంపిణీ : బీసీ ఇందిరారెడ్డి**

**బనగానపల్లెరూరల్, ఏప్రిల్26, ప్రభాతవార్త:** నేటితరం విద్యార్థులు చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని, క్రీడల ద్వారా శారీరక వ్యాయామంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ ఛైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి అన్నారు. బుధవారం బనగానపల్లె పట్టణం లోని బీసీ ఇందిరారెడ్డి స్వగృహం నందు స్థానిక కొండపేట, ఈద్గానగర్, రంగరాజు పేట,



లాల్‌మసీదు కాలనీ, అవుకుమెట్ట వద్ద ఉన్న సైదుపేట అదే విధంగా అవుకు మండలంలోని గోకులదిన్నె గ్రామానికి చెందిన పలువురు క్రీడాకారులు వేసవి కాలం సందర్భంగా వారంతా క్రికెట్ కిట్లు కావాలని బీసీ ఇందిరారెడ్డిని కోరడంతో వెంటనే స్పందించిన ఆమె వారందరూ ఎంతో ఉత్సాహంగా ఆటలు ఆడుకోవాలనే ఉద్దేశ్యంతో క్రికెట్ కిట్లను అందజేయడం జరిగింది. అనంతరం బీసీ ఇందిరారెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడలను స్నేహపూర్వకంగా ఆడుకోవాలని, గెలుపోటములను సమానంగా స్వీకరించాలని అదే విధంగా యువత చదువుతోపాటు క్రీడల్లో బాగా రాణించి చదివే పాఠశాలకు, ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు. క్రీడాకారులకు తమ వంతు సహాయసహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని బీసీ ఇందిరారెడ్డి తెలిపారు. ఈ మేరకు క్రీడాకారులు బీసీ ఇందిరారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఆబాదీ సర్వేను సమగ్రంగా జరపాలి

**గోనెగండ్ల ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** గ్రామాల్లో గ్రామ సచివాలయ సిబ్బంది ఆబాదీ సర్వేను సమగ్రంగా జరపాలని ఆదోని డీఎల్‌పీవో నూర్జహన్ అన్నారు. బుధవారం గోనెగండ్ల మండలంలోని గాజులదిన్నె, కులుమాల, పెద్దనేలటూరు గ్రామాల్లో ఆమె పర్యటించారు. గాజులదిన్నె గ్రామంలో గ్రామ వీదుల్లో మురినీరు నిలిచి ఉండటంను ఆమె పరిశీలించారు. అలాగే గ్రామ శివార్లలో కూడా పర్యటించారు. కులుమాల, పెద్దనేలటూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చెత్త సంపద కేంద్రం నుంచి ఎరువులను తయారుచేసి విక్రయించి పంచాయతీలకు ఆదాయం వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులను కోరారు. గ్రామాల్లో ఆబాదీ సర్వేలను త్వరగా చేయాలని సూచించారు. గ్రామాభివృద్ధికి సంబందించిన పలు అంశాలను పంచాయతీ సిబ్బంది చర్చించారు. ఈకార్యక్రమంలో ఈవో ఆర్‌డీ నాగేష్, ఆయా గ్రామాల పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆత్మకూరు డిఎస్పి శృతి బదిలీ.. నూతన డిఎస్పి గా శ్రీనువాసరావు

**ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త :**

నంద్యాల జిల్లా ఆత్మకూరు డిఎస్పి గా నిదులు నిర్వహిస్తున్న వై.శృతి శ్రీకాకులానికి బదిలీ అయ్యారు. మంగళవారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా 77 మంది డిఎస్పిలను బదిలీ చేస్తూ వారికి నూతన పోస్టింగ్ లను ఇస్తూ రాష్ట్ర డిజిపి రాజేంద్రనాదిజ్‌రెడ్డి ఉత్తర్వులను జారిచేశారు. ఈ క్రమంలో బాపట్ల డిఎస్పిగా విదులు నిర్వహిస్తూన్న ఎ. శ్రీనువాసరావు ను ఆత్మకూరు డిఎసి ్ప గా నియమిస్తూ ఉత్తర్వులు జారిచేశారు.



## ఏపీఈసెట్ 2023 పరీక్షలు జూన్ 20కి వాయిదా

**- కొత్త షెడ్యూల్ ఇలా**

**నంద్యాల విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** పాలిటెక్నిక్ చివరి సంవత్సరం పరీక్షలు పూర్తికాకపోవడంతో మే 5న నిర్వహించాల్సిన ఇంజనీరింగ్ ఉమ్మడి ప్రవేశ పరీక్ష (ఏపీఈసెట్) 2023 పరీక్షను జూన్ 20వ తేదికి వాయిదా వేస్తున్నట్లు ఈసెట్ చైర్మన్ జెఎన్‌టియు ఉప కులపతి అచార్య జీవిఆర్ ప్రసాదరాజు తెలిపారు. పరీక్షలు పాలిటెక్నిక్ చివరి సంవత్సరం పరీక్షలు పూర్తికాకపోవడంతో రాష్ట్రసాంకేతిక విద్యాశాఖ కమిషనరు, శిక్షణబోర్డు అభ్యర్థన మేరకు ఈనిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా సందేహాలుంటే వెబ్‌సైట్ నందు సంప్రదించాలని కన్వీనర్ అచార్య క్రిష్ణమోహన్ తెలిపారు. ఈపరీక్షలు జూన్ 20న మంగళవారం ప్రారంభం అవుతాయని ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు అగ్రికల్చర్ ఇంజనీరింగ్, సెరిమిక్ టెక్నాలజి, సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్, కెమికల్ ఇంజినీరింగ్, బిఎస్సీ (మాథ్స్)ఈఈఈ పరీక్షలు ఉంటాయన్నాయన్నారు. మధ్యాహ్నం 3 నుంచి 6 గంటల వరకు ఈసిఈ , ఈఐఈ, మెకానికల్ ఇంజనీరింగ్, మెటాలాజికల్ ఇంజనీరింగ్, మైనింగ్ ఇంజనీరింగ్ ఫార్మసీ కోర్సులకు పరీక్షలు నిర్వహించేందుకు ఉన్నత విద్యామండలి ప్రణాళికలు రూపొందించినట్లు వారు తెలిపారు.

## ఆ అధికారి ఉపాధ్యాయుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలి




**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** రాష్ట్రంలో పాఠశాలల పనితీరు బాగున్నప్పటికి ఆ అధికారి వ్యవహారశైలిపై అన్ని ఉపాధ్యాయ సంఘాలు, పిడిఎఫ్ ఎమ్మెల్సీలు తప్పుపట్టినప్పటికి రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ వ్యవహరిస్తున్న తీరుపై బుధవారం నంద్యాల తహశీల్దార్ కార్యాలయం ఎదురుగా ఫ్యాప్టో అధ్వర్యంలో నిరసన, ధర్నా చేశారు. ఉపాధ్యాయుల అక్రమ సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ ఫ్యాప్టో జిల్లా చైర్మన్ మాధవస్వామి, ఆధ్యక్షతన జనరల్ సెక్రెటరీ మేకల సుబ్బన్న, జమాల్, ప్రసాద్, శివయ్య, మహమ్మద్ రఫీ, గోపాలకృష్ణ, దస్తగిరి, శ్రీనివాసులు, రామచంద్రారెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అన్ని సంఘాల యూనియన్ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ ఉపాధ్యాయులను కించపరిచే విధంగా వ్యవహరించడం సరికాదాన్నరు. పాఠ్యపుస్తకాలు, బూట్లు, బ్యాగులు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. పంపిణి చేయనివారిపై చర్యలు తీసుకోకుండా హెచ్ఎంలను, టీచర్లను సస్పెండ్ చేయడం, నోటీసులివ్వడం సరికాదన్నారు. విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఎదురుగా ఉపాధ్యాయులను అవమానించడం ఎంతవరకు సబబు అంటూ ప్రశ్నించారు. బోధనేతర పనుల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని వారు డిమాండ్ చేశారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సొంత నిధులతో ముళ్ళకంప తొలగింపు

**ఉయ్యాలవాడ, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** ఉయ్యాలవాడ మండలంలోని గోవిందపల్లె గ్రామ సర్పంచ్ చామల ఉమాదేవి తన సొంత నిధులతో 2 కిలోమీటర్ల మేర రోడ్డుకిరువైపుల ముళ్ళపొదలు తొలగించడం జరిగింది. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ జమ్ములమడుగు - కోవెలకుంట్ల ఆర్అండ్‌బి రహదారి మెట్ట నుండి గోవిందపల్లె వరకు 2 కిలోమీటర్ల మేర ముళ్ళపొదలను తొలగించడం జరిగిందన్నారు. రాకపోకలకు ఇబ ్బందికరంగా ఉండడంతో రోడ్డ ు వెంట ముళ్ళకంపలను తొలగించడం జరిగిందన్నారు.



## ప్రచార బేరి ముగింపు సభను జయప్రదం చేయండి

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం, సిపిఐ అధ్వర ్యంలో నిర్వహిస్తున్న ప్రచార బేరి ముగింపుసభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చ ారు. సిపిఐ, సిపిఎం పట్టణ సమితి అధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలోనిర్వహించిన సమావేశంలో నంద్యాల పట్టణ సిపిఐ, సిపిఎం కార్యదర్శులు




కె ప్రసాద్, పుల్లనరసింహ, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, సిపిఐ పట్టణ కార్యదర్శి జి సోమన్నలు మాట్లాడారు. సిపిఐ, సిపిఎం జాతీయ సమితి పిలుపు మేరకు ఈనెల 14 నుంచి గడప గడపకు తిరిగి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును ఎండగడుతూ పాదయాత్ర నిర్వహించడం జరిగిందని ఈనెల 27న నంద్యాలలో జరిగే ముగింపు సభను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు

## అర్చకులకు శిక్షణా తరగతులు



**మహానంది, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, దేవాదాయ ధర్మదాయశాఖ అర్చక ట్రెనింగ్ అకాడమి, మహానంది దేవస్థానం సంయుక్త అధ్వర ్యంలో అర్చకులకు శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక పోచా విశ్రాంత భవనం నందు రెండు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఇఓ చంద్రశేఖర్‌రెడ్డి, చైర్మన్ కొమ్మా మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. ముందుగా జ్యోతిప్రజ్వల కార్యక్రమాన్ని నిర్వహించి అర్చక ట్రెనింగ్ డైరెక్టరు వేదాంతం గోపాల చక్రవర్తి, కో-ఆర్డినేటర్ ఎం చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం అర్చకుల శిక్షణ తరగతులు ఆలయ అధికారుల అధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమాలు రెండు రోజుల పాటు కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.

## మృతిచెందిన పోలీస్ కుటుంబాలకు ఆర్థికసాయం

**నంద్యాల క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** నంద్యాలజిల్లాలో పనిచేస్తు విధి నిర్వహణలో అనారోగ ్యంతో మృతిచెందిన పి అల్లా బకాష్, వై రామకృష్ణ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆర్థికసాయాన్ని ఒకొ ్కక్క కుటుంబానికి లక్ష రూపాయల చొప్పున జిల్లా ఎస్పీ రఘవీర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.




ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీ కుటుంబాలకు ఏదైనా అవసరం వస్తే మీకు అండగా ఉంటామని చెప్పారు. సమస్య ఉందన్నట్లయితే ఫోన్ ద్వారా, నేరుగా స ంప్రదించవచ్చన్నారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ రమణ, డిఎస్పీ శ్రీనివాసరెడ్డిలు ఉన్నారు.

## అకాలవర్షాలతో పంటనష్టపోయిన రైతులను అదుకోవాలి

**నంద్యాల టెక్కె, ఏప్రిల్ 26, ప్రభాతవార్తః** ఇటీవల కురిసిన అకాల వర్షాలతో కష్టపడి పండించిన పంటలు నష్టపోవడంతో రైతులను అదుకోవాలని ఏపీ రైతు సంఘం నాయకులు కోరారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో నంద్యాల జిల్లా రైతు సంఘం జిల్లా కన్వీనర్ నారాయణ, కో-కన్వీనర్ జి సోమన్నలు మాట్లాడుతూ రబీ, ఖరీఫ్ అనే తేడా లేకుండా రైతులు పండించిన పంటలు




అకాల వర్షాలతో రైతన్నలను ముంచుతున్నాయని అవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా అంతటా రెండవ పంట వేసి చేతికివచ్చే సమయంలో అకాలవర్షాల వల్ల పండించిన పంట చేతికి అందకుండా పోయిందన్నారు. రైతు భరోసా కేంద్రాల్లో టార్బటాలు సకాలంలో రైతులకు అందించకపోవడంతో వరి, మిర్చి పంటలను కుప్పలుగా అరబోసుకోవడంతో తీవ్రంగా నష్టపోయారన్నారు. ఈ అకాల వర్షాలతో కౌలు రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయే ప్రమాదం ఉందని వెంటనే ప్రభుత్వం గ్రామ కమిటీలు, వాలంటీర్లు అధికారులతో సమగ్ర విచారణ చేసి తడిసిన ధాన్యాన్ని తెలంగాణలో ప్రభుత్వం ఏవిధంగా కొంటుందో ఆ విధంగా చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## వాల్మీకి బోయల ప్రాంతీయ వ్యత్యాసం తొలగించి ఎస్టీ హోదా కల్పిస్తాం



**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** వాల్మీకి బోయల ప్రాంతీయ వ్యత్యాసాన్ని తొలగించి ఎస్టీ హోదాను కల్పిస్తామని కల్పించాలని తెలుగుదేశం పార్టీ బిసి సెల్ అధ్యక్షులు సత్రం రామకృష్ణుడు గుడిసె కృష్ణమ్మ, వాల్మీకి యువ నాయకులు యువగళం పాదయాత్ర సందర్భంగా వాల్మీకి బోయల అరాధ్యదైవం వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్‌ని ఆదోని టిడిపి ఇంచార్జీ మీనాక్షీనాయుడు అధ్వర్యంలో రాష్ట్రంలో వాల్మీకి బోయల ప్రాంతీయ వ్యత్యాసాన్ని తొలగించి ఎస్టీ పునరుద్దరణ మీరే చేయాలని ఈ ఎస్టీ పునరుద్దరణ మీ వల్లనే అవుతుందని తెలియజేస్తు లేఖ ఇవ్వడం జరిగింది. స్పందించిన నారా లోకేష్ కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్నటువంటి ఎస్టీ హోదా ఫైల్‌ను మన ప్రభుత్వం వచ్చిన మరుక్షణమే మీ చిరకాల కోరిక ఎస్టీ పునరుద్దరణ చేస్తామని హామి ఇవ్వడం జరిగింది. భాస్కర్ నాయుడు, సురేష్ నాయుడు, తిమ్మప్ప, రామకృష్ణ, గోవిందనాయుడు, వాల్మీకి యువ నాయకులు పాల్గొనా న్నరు.

## ఆస్తిపన్ను వడ్డీమాఫి జీఓ 34లో స్పష్టతలేదు

**నందికొట్కూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మున్సిపాల్టీలలో మరియు మున్సిపల్ కార్పోరేషన్లలో పెద్ద ఎత్తున ఆస్తిపన్ను బకాయిలు నిలిచి పోయిన సంధర్భంగా పన్నులు వసూలు చేసుకునేందుకు వడ్డీ మినహాయింపును ఇస్తూ జీఓ నెం. 34ను మార్చి 16, 2023న విడుదల చేసిందని కాని అందులో ఏ తేదీ నుండి పన్ను కట్టిన వారికి రాయితీ ఇస్తున్నారనే స్పష్టత ఇవ్వలేదని పట్టణ బిజెపి అధ్యక్షులు గూడూరు రవికుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు 2022-2023 సంవత్సరం పన్నును మార్చి 31,2023 తేదీలోపు చెల్లిసస్తే వడ్డీ మినహాయింపు ఇస్తామని ప్రకటించారు. కాని జీఓ వచ్చిన ఒక రోజు ముందు కట్టిన వారికి కూడా ఈ రాయితీ వర్తించలేదు. కరోనా మూలంగా ఆర్థిక ఇబ్బందులు మరియు ఆస్తిపన్ను రివిజన్ మూలంగా బకాయిలు పేరుకొని పోయాయని అందుకే వడ్డీ మినహాయింపు ఇస్తున్నామన్న ప్రభుత్వం ముందు కట్టిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం భావిస్తుందా ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇలాంటి ప్రకటనలు ఇస్తుందని తెలిస్తే ఇకపై ఎవరు ముందుగా పన్నులు కట్టరని కావున అందరికి వర్తించేలా 01.04.2022 తరువాత చెల్లించిన వారందరికి వడ్డీ రాయితీ ఇవ్వాలని, ఇకపై ప్రభుత్వం ఇలాంటి జీఓలు ఇస్తే స్పష్టమైన వివరాలు ఇవ్వాలని ఆయన తెలిపారు.

## అధిక ధరలకు విత్తనాలు అమ్మితే లైసెన్సులు రద్దు

**ఆదోని రూరల్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మండలంలో విత్తనాలు, పురుగు మందులు మరియు ఎరువుల విక్రయదారులు అధిక ధరలకు విత్తనాలు, ఎరువులు, మందులు అమ్మితే వారి లైసెన్సులు రద్దు చేస్తామని జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి హెచ్చరించారు. బుధవారం వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ మీటింగ్ హాల్ నందు ఖరీఫ్ 2023కు సంబంధించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారిణి వరలక్ష్మి మాట్లాడుతూ రాబోయే సీజన్‌లో అన్ని రకాల విత్తనాలు అందుబాటులోకి వస్తున్నాయని ముఖ్యంగా పత్తి, మిరప యొక్క విత్తనాలు అన్ని రకాలు అందుబాటులో ఉంటాయని ఎలాంటి అపోహలు లేకుండ రైతులు తీసుకోవాలన్నారు. పత్తి, మిరప విత్తనాలు బ్లాక్ మార్కెట్‌కు తరలించడం, బ్లాక్‌లో అమ్ముకోవడం చేస్తే డీలర్ల యొక్క లైసెన్సులు రద్దు చేస్తామని రైతులకు కచ్చితంగా విత్తనాలు కొన్న వెంటనే బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. అనంతరం అజాత అగ్రిటెక్ నందు పత్తి విత్తనాల ప్రాసెసింగ్‌ను ప్యాకింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయ అధికారి రఘు, వ్యవసాయ సంచాలకులు ఎం గిరీష్, జిల్లా ఫర్టిలైజర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అశోకానందరెడ్డి, పాడేగల్ మురళీ, ఏఓ పాపిరెడ్డి, డీలర్లు పాల్గొన్నారు.

## మే 1 నుంచి అన్ని పాఠశాలలకు వేసవి సెలవులు

-జూన్ 12న తిరిగి పాఠశాలలు ప్రారంభం

**నంద్యాల విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్ పాఠశాలలు ఈనెల 30వ తేది వరకు పనిచేయాలని మే 1వ తేది నుంచి వేసవి సెలవులు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ బుధవారం ఉత్తర్వులు ఆర్‌నం.ఈఎస్ఈ 02-30027/2/2023 మేరకు జారీచేశారు. వివరాల మేరకు వేసవి సెలవులను ప్రభుత్వం ప్రకటించింది. ఈనెల 30వ తేది చివరి పనిదినంగా మే 1వ తేది నుంచి జూన్ 11వ తేది వరకు పాఠశాలలకు సెలవులు ప్రకటించింది. జూన్ 12 సోమవారం నూతన అకడమిక్ ఇయర్ 2023-24 ప్రారంభది నోత్సవంగా పేర్కొనాలని ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. జిల్లాలోని ఏ యాజమాన్యంలోని పాఠశాలలు కూడ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు వ్యవహరించాలని అందుకు విరుద్దంగా ఏ పాఠశాల యాజమాన్యం ప్రవర్తించినా తమ దృష్టికి వస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా విద్యాశాఖాధికారి ఎం అనురాధ తెలిపారు.

## జగనన్న ఇళ్లు, నాడు-నేడు పథకంపై ప్రత్యేక నిఘా ఉండాలి

:- జాయింట్ డైరెక్టర్, హొళగుంద మండల స్పెషల్ ఆఫీసర్ కె రామచంద్రయ్య

**హొళగుంద, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** జగనన్న ఇళ్లు, నాడు-నేడు పథకంపై ప్రత్యేక నిఘా చూపాలని జాయింట్ డైరెక్టర్, హొళగుంద మండల స్పెషల్ ఆఫీసర్ కె రామచంద్రయ్య మండల హౌసింగ్ డిఈ ఆదినారాయణను అడిగి తెలుసుకున్నారు. బుధవారం ఈఓపిఆర్‌డి చంద్రమౌనేశ్వర్‌గౌడ్ ఆద్వర్యంలో మండల అధికారులు, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి రామచంద్రయ్య మాట్లాడుతూ హొళగుంద మండలంలో జగనన్న ఇళ్లు, నాడు-నేడు, పాఠశాలలో మద్యాహ్న భోజనం, అంగన్‌వాడిలో పౌష్టికాహారం, గర్భవతులకు పౌష్టికాహారం విషయాలపై ఆయా అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం కేటాయించిన పథకాలపై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ప్రజల సమస్యలు అర్జీ రూపంలో హొళగుందలోనే ఇవ్వాలని వారు పేర్కొన్నారు. తదనంతరం అర్జీలను కర్నూలుకు అధికారులు వచ్చి తీసుకెళ్తారన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఆర్‌బికె, సచివాలయం, స్పందన, హౌసింగ్‌కు ఎక్కువ ప్రాధాన్యత చూపించాలని రామచంద్రయ్య అధికారులకు సూచించారు. ఐసిడిఎస్‌లో పిల్లలు, గర్భిణులకు పౌష్టికాహారం ఇచ్చే విషయాన్ని సూపర్‌వైజర్ శిభారాణిని అడిగి తెలుసుకున్నారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం లేదని గర్భవతులకు పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు నిర్లక్ష్యం చేస్తే వారిపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తహశీల్దార్ హుస్సేన్ సాబ్, హౌసింగ్ డిఈ ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్, వ్యవసాయాధికారి నరేంద్రకుమార్, పిఆర్ఏఈ సోమప్ప, అంగన్‌వాడి సూపవైజర్ శిభారాణి, విద్యుత్ ఏఈ ఓబులమ్మ, మండల ఇంచార్జ్ విద్యాధికారి ఈరన్న, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మనోహర్, సెక్రటరీలు షఫీవుల్లా, రంగస్వామి, శేషన్న, నాగేశులు, సచివాలయ సిబ్బంది, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికి పని కల్పించాలి



**దేవనకొండ, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** జాబ్ కార్డు కలిగిన ప్రతిఒక్కరికి పని కల్పించాలని స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపిడిఓ గౌరీదేవిలు సూచించారు. బుధవారం స్థానిక సిఎల్‌ఆర్‌సి భవనంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు మాట్లాడుతూ 18సం॥లు నిండిన ప్రతిఒక్కరికి జాబ్ కార్డు ఇవ్వాలన్నారు. హార్టికల్చర్ తోటపై ఆసక్తి ఉన్న రైతులను గుర్తించాలన్నారు. ఏపిఓ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## తాగు నీటి పథకానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే



**కోడుమూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం ఎర్రదొడ్డి గ్రామంలో రూ.30లక్షలతో చేపట్టే తాగు నీటి పథకానికి బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ భూమి పూజ చేశారు. గ్రామంలో ప్రజల దాహార్తితో ఇబ్బందులు పడుతున్నడంతో ఈ సమస్యపై కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ స్పందించి తాగు నీటి పథకానికి పైపు లైను వేసేందుకు అవసరమైన నిధులను మంజూరు చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రజలతో మాట్లాడారు. నియోజకవర్గంలో ఎక్కడైనా తాగు నీటి ఇబ్బందులు ఉంటే అలాంటి వాటి గురించి వెంటనే తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. గ్రామంలో ఆయన ఇంటింటికి తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గత నాల్గేళ్లుగా అమలుపరుస్తున్న ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అదే విధంగా ప్రతి ఇంటికి జగనన్నే మా నమ్మకం స్టిక్కర్లను అంటించారు. అనంతరం గ్రామ ప్రజలు ఎమ్మెల్యేని పూలమాలలతో సత్కరించి శాలువతో ఘనంగా సన్మానం చేశారు. గ్రామ సర్పంచ్ మధు సూదన్‌రెడ్డి, వైకాపా సీనియర్ నాయకులు అమడగుంట్ల కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డు వైఎస్ చైర్మన్ భీమేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, మస్తాన్‌రెడ్డి, అబ్దుల్ సాహెబ్, శ్రీనివాసులు, గొల్ల మద్దిలేటి, పెద్ద మద్దిలేటి, చిన్నగిడ్డయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## చినుకు పడితే ఇక్కట్లే...



**బేతంచెర్ల, ఏప్రిల్26, ప్రభాతవార్త:** పట్టణంలోని హనుమాన్‌నగర్, సంజీవనగర్ కాలనీవాసులకు చినుకు పడితే ఇక్కట్లు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున భారీగా కురిసిన వర్షంతో బేతంచెర్ల నుంచి నంద్యాల వైపు వెళ్లే రైల్వేట్రాక్ అండర్ బ్రిడ్జి కింద వర్షపునీరు చెరువును తలపించేలా చేరింది. దీంతో సంజీవనగర్, హనుమాన్‌నగర్ కాలనీలకు వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇటీవల రైల్వే డబుల్ ట్రాక్ పనులను ప్రారంభించిన అధికారులు అండర్ బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తి చేశారు. అయితే బ్రిడ్జి కిందకు వచ్చిన వర్షపు నీరు బయటకు వెళ్లేందుకు దారిలేకపోవడంతో చెరువును తలపించేలా వర్షపు నీరు నిలిచిపోయింది. దీంతో ద్విచక్రవాహనదారులు, పాదాచారులు, ట్రాక్టర్లు, ఆటో చోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని లేకపోతే వర్షాకాలం వర్షం పడిందంటే ఇక్కట్లు తప్పవని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## హస్త కళాకారులను ప్రోత్సహించాలి

:- ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను కోరిన లేపాక్షి చైర్మన్ విజయలక్ష్మి



**ఆదోని, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** హస్త కళ కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించి ప్రోత్సహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి కార్పొరేషన్ (లేపాక్షి) చైర్మన్ బడిగించల విజయలక్ష్మి నియోజకవర్గ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్సీ, వాల్మీకి కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ మధుసూదన్‌లను కోరారు. బుధవారం జిల్లా పర్యటనలో భాగంగా ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిని సంతెకూడ్లూరు గ్రామంలో, ఎమ్మెల్సీ మధుసూదన్‌ను ఆయన నివాసంలో ఆమె వేరువేరుగా కలిసి తిరుపతి హస్త కళాకారులు తయారు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఉన్న లేపాక్షి ఎంపోరియంల ద్వారా వస్తువులు కొనుగోలు చేసి హస్త కళాకారులను ప్రోత్సహించి వారికి ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, లేపాక్షి ఎంపోరియం మేనేజర్ తిమ్మయ్య, సిబ్బంది కిషోర్, ఇల్లూరి భూపాల్, వైసిపి నాయకులు తదితరులున్నారు.

## స్పందన కార్యక్రమంపై నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవు

**హాలహర్వి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించే స్పందన కార్యక్రమంపై సచివాలయ ఉద్యోగులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు అన్నారు. బుధవారం మండలంలోని బాపురం, గూళ్యం గ్రామాల్లో ఆయన సచివాలయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సచివాలయాల్లో రికార్డులు, అటెండెన్స్, బయోమెట్రిక్ లిస్ట్ తదితర రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు మద్యాహ్నం 3గంటల నుండి సచివాలయ సిబ్బంది అందుబాటులో ఉండి స్పందనలో వచ్చే అర్జీలను స్వీకరించి వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామాల్లో ఏ సమస్యల వచ్చినా జిల్లా స్థాయి అధికారుల వరకు వెళ్లకుండ సచివాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలోనే సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొంతమంది సచివాలయ ఉద్యోగులు ఫీల్డ్ వర్క్ అని చెప్పి విధులు గైర్హాజరవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని అలాంటి వారిపై చర్యలు తీసుకుని మెమోలు జారీ చేస్తామని ఆయన తెలిపారు. అంతేకాకుండ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేసే సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ఆంటోనికి స్పెషల్ ఆఫీసర్ రామాంజనేయులు ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ మల్లికార్జున, ఎంపిడిఓ ఆంటోని, ఏఓ శివశంకర్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు, వెల్ఫేర్ అసిస్టెంట్ సుబ్బరాయుడు, మహిళా పోలీస్ శాంతి తదితరులు వున్నారు.

## లండన్ మిషనరి చర్చి బంగ్లా అక్రమదారులపై చర్యలు తీసుకోండి

**ఆలూరు, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎం కొట్టాల గ్రామంలో క్రైస్తవ లండన్ మిషనరి చర్చి బంగ్లా అక్రమదారులపై చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ యువకులు కొందరు జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేసేందుకు సిద్దమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం గ్రామ యువకులు మాట్లాడుతూ ఆలూరు మండలంలోని ఎం కొట్టాల గ్రామ పంచాయతీలో ఉన్న మొలగవల్లి కొట్టాల పంచాయతీలో క్రైస్తవ లండర్ మిషన్ బంగ్లాను అదే గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించుకున్నారన్నారు. లండన్ దేశస్తులు ఆ గ్రామంలో ముందుగా స్కూల్ ఏర్పాటుకు ఈ భవనాన్ని నిర్మించారని ఆ తర్వాత చర్చి కూడా కొనసాగిందని కాలక్రమేన ఈ భవనం శిథిలావస్థకు చేరడంతో ఈ భవనంపై గ్రామంలో కొందరి కన్ను పడిందని దీంతో ఆ భవనాన్ని కొందరు ఆక్రమించు కుని మరమత్తులు చేసుకొంటున్నారన్నారు. అధికారులు ఈ విషయంపై విచా రించి క్రైస్తవ మిషనరీ భవనాన్ని ఆక్రమించుకున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్, ఆర్డీఓలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## మూల పెద్దమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు - హుండీ ఆదాయం రూ.6,08,751



**గడివేముల, ఏప్రిల్26, ప్రభాతవార్త ;** గడివేములలోని మూలపెద్దమ్మ తల్లి ఆలయ హుండీ లెక్కింపు కార్యక్రమాన్ని బుధవారంనాడు పర్యవేక్షణ అధికారి నాగప్రసాద్, ఆలయ ఈవో మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న సమక్షంలో లెక్కించారు. మూలపెద్దమ్మ తల్లి అమ్మవారి ఉగాది జాతర సందర్భంగా నెల రోజులకు గానూ భక్తులు సమర్పించిన కానుకలు, శాశ్వత హుండీలను లెక్కించగా రూ.6,08,751 ఆదాయం వచ్చిందని, గతంతో పోలిస్తే ఈ సంవత్సరం ఆదాయం రూ.1,50,932 పెరిగిందని ఆలయ ఈఓ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యవేక్షణ అధికారి నాగప్రసాద్, ఈఓ మోహన్, ఆలయ చైర్మన్ చిన్నన్న, కమిటీ సభ్యులు కేశవరావు, వాల్మీకి సేవా కమిటీ సభ్యులు గడివేముల ఏపీజీబీ బ్యాంకు సిబ్బంది, తిరుమల బాలాజీ సేవా సమితి సభ్యులు నంద్యాల వారు పాల్గొన్నారు.

## వివాహితను అపహరించిన అధికార పార్టీ నాయకుడు

- న్యాయం చేయాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన భర్త



**మంత్రాలయం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో ఓ వివాహితను అదే గ్రామానికి చెందిన అధికార పార్టీ నాయకుడు అపహరించిన సంఘటన మంగళవారం జరిగింది. నా భార్యను అపహరించిన అధికార పార్టీ నాయకుడిపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ వివాహిత భర్త బుధవారం పోలిస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వివాహిత భర్త తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన మాల మునిస్వామి అనేవ్యక్తి తన భార్యను గ్రామానికి చెందిన రోగప్ప అనే అధికార పార్టీ నాయకుడు ఈ నెల 25వ తారీఖున సాయంత్రం సమయంలో నా భార్యను భయాభ్రాంతులకు గురిచేసి, కిడ్నాప్‌చేసి స్కూటర్‌పై అపహరించికు పోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపాడు. గ్రామానికి చెందిన కొంతమందిగమనించి తనకు ఫోన్‌ద్వారా సమాచారం అందించినట్లు పేర్కొన్నారు. గతంలో కూడా చాలాసార్లు తనభార్యతో అసభ్యంగా ప్రవర్తించినట్లు చెప్పాడు. తాముచెప్పినట్లు వినకపోతే చంపేస్తామని బెదిరించినట్లు వెల్లడించారు. గ్రామంలో నాయకుడిగా చలామణి అవుతూ అందరినీ భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలియజేశారు. గ్రామంలో అధికారబలంతో అరాచకాలు చేస్తున్న నాయకుడిపై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని పోలీసులకు పిర్యాదు చేశారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌ను తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖాధికారి



**జూపాడుబంగ్లా, ఏప్రిల్ ,26 ప్రభాతవార్త :** జూపాడుబంగ్లా మండలం పారుమంచాలలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌ను బుధవారం నంద్యాల జిల్లా విద్యాశాధికారి అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలకు సంబందించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం మద్యాహ్న భోజనంను పరిశీలించారు. అదే విధంగా ఉర్దూ స్కూల్‌ను కూడా సందర్శించిన ఆమె మధ్యాహ్న భోజనంను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మోహన్, సిఆర్‌పి బాలస్వామి, ప్రధానోపాధ్యాయురాలు సువర్ణమ్మ, వైకాపా నాయకులు హేమశేఖర రెడ్డిలు పాల్గొన్నారు.

## గడప గడప కు మన ప్రభుత్వం ఎమ్మెల్యే శిల్పా



**ఆత్మకూరు ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** శ్రీశైల నియోజిక వర్గంఆత్మకూరు పట్టణం నందు 21,22 వార్డు పరిదిలో టౌన్ అధ్యక్షులు ఎన్ఎస్ సయ్యద్ మీర్ గారి ఆద్వర్యంలో 21 వ వార్డులో గౌరవనీయులు ఎమ్మెల్యే చక్రపాణిరెడ్డి గారు ప్రభుత్వం ప్రతిస్టాత్మకంగా నిర్వహిస్తున్న గడప గడప కు మన ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి కి రంగ రంగ వైభవంగా భారి గజమాలతో 21,22 వార్డు కౌన్సిలర్‌లు అయిన భోయ పార్వతి, బోయ లక్ష్మమ్మ సన్మానించడం జరిగింది. అదేవిదంగా కార్యకర్తలు మహిలలు ఒక్కసారిగా జై శిల్పన్న, జై జై శిల్పాన్న నినాదాలతో మారుమోగిపోయింది. అనంతరం ఆయన గడప గడప దగ్గరకు వెళ్లి ప్రభుత్వం నుండి అందిన పదజకాల గురించి వివరిస్తుఅదేవిదంగా ఏమైన సమస్యలను అడుగుతూ సమస్యలు ఉంటే తక్షణమే సమస్యలు పరిష్కరించుటకు అదికారులను ఆదేశించ్చడమైనది. ఈ కార్యక్రమంలోనియోజక వర్గం సమన్వయ కర్త శిల్పా భువనేశ్వర్‌రెడ్డి, వైయస్ఆర్ టౌన్ ప్రెసిడెంట్ ఎన్‌యస్ సయ్యద్‌మీర్, మున్సిపల్ చైర్‌మెన్ డాక్టర్ ఆసియా మురిప్ జడ్పిటిసి జి.శివశంకర్‌రెడ్డి, గ్రామ నాయకులు, గృహసారదులు, అదికారులు, వాలెంటరీలు మహిళలు కార్యకర్తలు భారిఎత్తున్న పాల్గొనడమైనది.

## రైతుభరోసా పథకానికి నూతన రిజిస్ట్రేషన్

**తుగ్గలి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** 2023-24సంవత్సరానికి సంబంధించి వైఎస్సార్ రైతుభరోసా పథకానికి నూతన రిజిస్ట్రేషన్‌ల కొరకు ఈ నెల 29న చివరి తేదీ అని మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ రైతుభరోసా పథకానికి అర్హత కలిగిన ప్రతిఒక్క రైతు నూతనంగా నమోదు చేసుకోవడానికి తమ గ్రామ పరిధిలోని ఆర్‌బికె కేంద్రానికి వెళ్లి తమ ఆధార్ కార్డు, 1బి, బ్యాంక్ అకౌంట్ పాస్‌పుస్తకం, మొబైల్ నంబర్ తీసుకెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. గత ఏడాది లబ్దిపొందిన రైతులకు కొత్తగా రిజిస్ట్రేషన్ అవసరం లేదని ఆయన తెలిపారు. అలాగే అనర్హులు, మరణాల కేసుల చెల్లింపులకు ఆపడానికి స్టాప్ పేమెంట్ చేసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## లారీని డికోన్న ప్రమాదంలో మహిళ మృతి



**ప్యాపిలి, ఏఫ్రిల్26(ప్రభాతవార్త ):** మండల పరిధిలోని ఏనుగమర్రి సమీపంలో ఆగి ఉన్న కంటైనర్ లారీని కారు డీకోన్న ప్రమాదంలో అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గంకు చెందిన పుష్పావతి(28)అనే మహిళ మృతి చెందినట్లు ఎస్సై రాకేష్ తెలిపారు. కళ్యాణదుర్గానికి చెందిన భర్త విజయ్, భార్య పుష్పావతిలు హైదరాబాద్‌కు వెళ్ళి తిరిగి స్వగ్రామానికి వెళ్ళుతుండగా మార్గమద్యంలో ఏనుగుమర్రి వద్ద ఎటువంటి సంకేతాలు సూచనలు ఇవ్వకుండ ఇండికెటర్ వేయకుండ రోడ్డుపై నిలిపి కంటేనర్ లారీని కారు డీకోన్నట్లు వివరించారు. ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు గాయపడినట్లు తెలిపారు. మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాకేష్ తెలిపారు.

## 2024లో అదికారము మాదే : లోకేష్ అడుగులో అడుగు వేస్తూ : గడ్డం



**కోవెలకుంట్ల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** రానున్న 2024లో అదికారము మాదేనని కోవెలకుంట్ల మాజీ మార్కెట్‌యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డి జోష్యము చెప్పారు. గత 81రోజులుగా లోకేష్ యువగలం పాదయాత్ర కొనసాగుతున్న విషయం విదితమే అందులో బాగంగా బుదవారము కర్నూలు జిల్లా కోసిగి విడిది నుండి పాదయాత్ర ప్రారంభము కాగా యాత్రలో యన్ఆర్ఐ డాక్టరు గురురాజా, రాష్ట్ర తెలుగు దేశం కార్యదర్శి గడ్డంరామకృష్ణారెడ్డి కోవెలకుంట్ల మాజీ మార్కెట్ యాడు చైర్మన్ గడ్డంనాగేశ్వరరెడ్డిలు లోకేష్ అడుగులో అడుగులు కలిపి యాత్ర పాల్గొన్నారు. ఈ సందర్భముగా గడ్డం సోదరులు వార్తతో పోన్ మాట్లాడుతూ 2024లో అదికారము మాదే అన్నారు. రాష్ట్రంలో నారాచంద్రబాబునాయుడు లోకేష్ పాదయాత్రలకు అనుహ్య స్పందన లబిస్తున్నదని చెప్పారు. బాబు యా త్రకు ఎక్కడ చూసిన ఇసుకవేస్తే నేలమీద పడని విదముగ జనాలు తండోపతండాలు తరలి వస్తున్నారని చెప్పారు. 2019లో బాబును ఎందుకు విస్మరించామో ఇపుడు తెలుసుకున్నామంటు జనం తరలి వస్తున్నారని చెప్పారు. దీనిని చూసి ఓర్వలేక వైసిపి నాయకులు కుట్రలకు తెరలేపుతున్నారని చెప్పారు. ఒకరు బట్టలు విప్పితే మరొకరు ప్యాయంటు విపితే మరొకరు అమ్మాయితో విడియోతు హాటింగ్ చేస్తుంటే వారేనా? నేను తక్కువ అంటు మున్సుపల్ శాఖ మంత్రి ఏకంగా అర్ధనగ్న ప్రదర్శణ చేస్తున్నారని ఆరోపించారు. సియం మెప్పు కోసం నగ్నముగా తిరుగుతున్నారన్నారు. అయన ప్రదక్షణలు చేస్తున్న మెప్పు కోసం మాని ప్రజల మెప్పు సంపాదించుకోవాలని హితవు పలికారు. బాబు పాలనలోనే దళితులకు న్యాయం జరిగిందని చెప్పారు. దళితుడని చంపి డోర్ డేలివరీ చేసినపుడు దళితులు సురేష్‌కు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. మీరు ఎన్ని ప్రదర్శనలు చేసిన మీకు జనం 2024 లో గుండు కొట్టడము ఖాయమని చెప్పారు. మీ అద్యక్షుడిక కుటుంబమంతా హత్యలు ,నల్లదనము కేసులతో కూరుకు పోతున్నది చెప్పారు. ఎంత సేపు తమ్ముడిని కేసుల నుండి ఎలా బటయ పడవేయాలనే అలోచన తప్ప ప్రజలకు మేలు చేయడానికి మెదడు ఖర్చు చేయడము లేదని ఆరోపించారు. మిమ్ములను జైలు పిలుస్తున్నదని ఆరోపించారు. రావాలి జగన్ కావాలి జగన్ అంటు చెంచలగూడ జైలు గోడులు పిలుస్తున్నాయని ఆరోపించారు.

## గాందిజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం ఒక్కవైయస్ జగన్‌కే సాధ్యాం



**చిన్నకొప్పెర్ల(కోవెలకుంట్ల), ఏప్రిల్ 26, ప్రభాతవార్త :** అంధ్రప్రదేశ్‌లో మహాత్మాగాందిజీ కన్న కళలు ఒక్క వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తోనే నేరవేరుతామని యంయల్ఎ కాటసానిరామిరెడ్డి అన్నారు. బుదవారం మండల పరదిలోని చిన్నకొప్పెర్ల గ్రామంలోరూ 39.30లక్షలతో నిర్మాణము చేపట్టినహెల్త్ క్లీనిక్, రైతు భరోసా కేంద్రాలను సర్పంచు విజయలక్ష్మితో కలిసి అయన లాంచనంగా ప్రారంబించారు అంతకు మునుపు గ్రామా వైసిపి నాయకుడ మోహన్‌రెడ్డి అద్వర్యంలో బారీ పూలమాలలతో ఊరేగింపుతో పాటు పూలమీద యంయల్ఎను నడిపించారు. అనంతరము సర్పంచు విజయలక్ష్మి అద్యక్షతన ఏర్పాట్లు చేసిన సమావేశమంలో యంయల్ఎ మాట్లాడుతూ ఎపి ఒక్క జగన్‌మోహన్‌రెడ్డితో గాంధిజీ కన్న సాద్యము అవుతున్నాయని చెప్పారు. గ్రామాల్లోని రైతులకు అందుబాటులోకి సచివాయ వ్యవస్థను తెచ్చిన ఘనత మన సియందే అన్నారు. ఈకార్యక్రమంలో మైనరు ఇరిగేషన్ చైర్మన్ కర్రగిరిజ పట్టణ ఉపసర్పంచు జిసిఅర్ సూర్యనారాయనరెడ్డి దాదు రామసుబ్బారెడ్డి రఘునాదరెడ్డి చిక్కేపల్లె రామకృష్ణారెడ్డి యన్‌జి సంఘం రాష్ట్ర మాజీ ఉపాద్యాక్షులు గువ్వలరామకృష్ణారెడ్డి చిక్కేపల్లి ప్రసాదరెడ్డి వుశేనిరెడ్డి భీమిరెడ్డి ప్రతాపరెడ్డి, యంపిటిసి కత్తి సురేష్, తహశీలుదారుపుష్పకుమారి, యంపిడిఓ మహ్మద్‌దౌలా, ఈఓపిర్డి రాదిక వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేసిన మాజీ ఎమ్మెల్యే బివి

**ఎమ్మిగనూరు, ఏ ప్రిల్ 26 ప్రభాతవార్త :** ఎమ్మిగనూరు పట్టణంలో నిన్నటి రోజున రాత్రి కురిసిన భారీ అకాల వర్షానికి ఎమ్మిగనూరు పట్టణంలోని 3వ వార్డు నందు నివాసం ఉంటున్న మాచర్ల జ్యోతి అనే చేనేత కార్మికురాలి ఇల్లు కూలి మగ్గంపై పడి పూర్తిగా నాశనమైయింది. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి.జయనాగేశ్వర రెడ్డి ఇంటికి వెళ్లి , చేనేత కార్మికురాలిని పరామర్శించి వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందచేశారు. ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.



# నిశ్చితార్థం ఇంట .. 65 మందికి అస్వస్థత



- ఫుడ్ ఫాయిజన్ అయిందా
- ఆత్మకూరు, నందికొట్కూరులో చికిత్సలు పొందుతున్న భాధితులు
- విచారిస్తున్న డి.యం.హెచ్.ఓ.

**ఆత్మకూరు,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** కరివేనలో గ్రామంలో నిశ్చితార్థం పూర్తి అయిన వెంటనే భంధువర్గాలు భోజనాలు చేశారు. ఒక గంట అనంతరం ఒక్కసారిగా దాదాపు 65 మంది అస్వస్థతకు గురి కాగా అందులో 25 మంది తీవ్ర అస్థతకు గురి అయ్యారు. వెంటనే వారిలో కొంత మందిని నందికొట్కూరు ఆస్పత్రికి, మరి కొంత మందిని ఆత్మకూరు ఆస్పత్రికి తరలించి చికిత్సలు చేస్తున్నారు. అంత వరకు నిశ్చితార్థంలో సంతోషంగా ఉన్నవారికి ఒక్కసారిగా ఇలా జరగడంతో ఫుడ్ ఫాయిజన్ జరిగి ఉండవచ్చుననే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా వైద్యాధికారి డా.వెంకటరమణ హుటాహుటిన ఆత్మకూరు మరియు నందికొట్కూరులో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి వివరాలు తెలుసుకున్నారు. అలాగే వైద్యులను అప్రమత్తం చేసి 24 గంటలు పర్యవేక్షిస్తూ మెడికల్ క్యాంప్ నిర్వహించాలని ఆదేశించారు. ఆత్మకూరులో డా.వేణుగోపాల్, డా.కళ్యాణ్, నందికొట్కూరులో డా.రాయుడు ఆధ్వర్యంలో చికిత్సలు అంధిస్తున్నారు. రాత్రి 12 గంటల వరకు డియంహెచ్ఓ పర్యవేక్షించారు, నలుగురి పరిస్థితి ఆంధోళన కరంగా ఉండడంతో మెరుగైన చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. నందికొట్కూరు ఎబియం చెందిన కళ్యాణ్‌కు కరివేన గ్రామానికి చెందిన ఇజ్రాయిల్ కుమార్తెతో సంభంధం కుదిరింది. దీంతో మంగళవారం నిశ్చితార్థం కార్యక్రమం నిర్వహించారు. ఏమి జరిగిందన్న దానిపై వైద్యులు స్పష్టత ఇవ్వలేదు,

## బీజేపీని ఇంటికి సాగనంపుదాం
### - సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**పత్తికొండ,ఏప్రిల్26,ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలందరు కలిసి ఇంటికి సాగనంపాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు.బుధవారం పత్తికొండ పట్టణంలోని తేరుబజారులో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్లకు అనుకూలంగా మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అప్పగిస్తుందని అలాగే లాభాల్లో నడిచే ఎల్ఐసీలో వాటాలను విక్రయించడం, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్‌పరం చేయడం తగదన్నారు.మోడీ అధికారం చేపట్టకముందు గ్యాస్ సిలిండర్ ధర రూ.400లు ఉండేదని మోడీ అధికారం చేపట్టిన తొమ్మిది సంవత్సరాల కాలంలో సిలిండర్ ధర రూ.1200లు చేసి పేద,సామాన్య ప్రజల నడ్డివిరుస్తున్నారని ఆయన ఆరోపించారు.దేశంలో 21 రాజకీయ పార్టీలు ఏకమై నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దింపేందుకు సిద్ధమవుతాయని ఆయన అన్నారు.ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబమంతా స్టేషన్లు,కోర్టులు,జైళ్ల చుట్టు తిరుగుతున్నారని రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకపోయారని ఆయన ఆరోపించారు.విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటు ఎంతో మంది ప్రాణత్యాగం చేసి సాధించుకుంటే దానిని నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పేందుకు చూస్తుందన్నారు.ఈ రాష్ట్రంలో దళితులు, మైనార్టీ వర్గాల వ్యక్తుల పై దాడులు,దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని వారికి ఈ రాష్ట్రంలో రక్షణలేకుండా పోయిందన్నారు.ఇలాంటి ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజా ఉద ్యమాల్లో ప్రతిఒక్కరు భాగస్వాముల కావాలన్నారు.మద్యం డబ్బులు జగన్ ప్యాలెస్‌కు,నియోజకవర్గంలో అమ్ముతున్న కర్ణాటక మద్యం డబ్బులు స్థానిక ఎమ్మెల్యేలకు చేరుతుందన్నారు. జగన్ కుటుంబమంతా జైలుపాలు, పోలీస్‌స్టేషన్లు చుట్టు తిరుగుతుందన్నారు. జగన్ జైలులో ఉన్నప్పుడు చెల్లెలు పాదయాత్ర చేసినప్పటికి అధికారంలోకి వచ్చినప్పటికి పదవి ఇవ్వకుండా దూరం పెట్టారని ఆయన ఆరోపించారు.వైఎస్ వివేకానందరెడ్డిని చంపించిందెవరని పులివెందుల నియోజకవర్గంలో చిన్న పిల్లవాడిని అడిగిన చెబుతారని ఆయన పేర్కొన్నారు.ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని ఆయన ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి.రామచంద్రయ్య,సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్,సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి లెనిన్‌బాబు,సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబీరసూల్,గురుదాస్,మద్దిలేటిశెట్టి,రంగారెడ్డి,రాజాసాహెబ్,కారన్న,నెట్టేకంటయ్య,రంగన్న,కృష్ణ,సుల్తాన్,కారుమంచి,నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఉంటే స్టిక్కర్ల డ్రామా ఎందుకు



**నందికొట్కూరు,ఏప్రిల్ 26,ప్రభాతవార్త:** వై.యస్.ఆర్.సి.పి.అధికారం చేపట్టిన నాలుగు ఏళ్ళ నుండి రాష్ట్రాభివృద్దితో పాటు అనేక సంక్షేమ పథకాలు చేపట్టామని చెబుతున్న ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్ల డ్రామా ఎందుక చేస్తున్నారని నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం టి.డి.పి.అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డి అన్నారు. బుధవారం అల్లూరు గ్రామంలో ఇటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు జగన్ పాలనపై ప్రజలు విసుగు చెందారని అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసి రాష్ట్ర అభివృద్దిని 30ఏళ్ళ వెనక్కి నెట్టారని, అనాడు చంద్రబాబునాయుడు చేసిన అభివృద్దే తప్ప ఒక్క పని చేసిందని, కేవలం బటన్ నొక్కడం ప్రజలపై భారం మోపడం తప్ప జగన్ చేసింది ఏమిలేదని, సొంతబాబాయి హత్యకేసులో చిక్కుకున్న అవినాస్‌రెడ్డి ఎలా కాపాడుకోవాలని ఆలోచనే తప్ప రాష్ట్రాభివృద్ది మీద లేదని, జిల్లా పర్యటిస్తున్న నారాలోకేష్ పర్యటనకు వస్తున్న ప్రజాధరణ చూసి ప్రభుత్వంలో వణుకు మొదలైందని వచ్చేనెల రెండవ వారంలో నందికొట్కూరు నియోజకవర్గంలో టి.డి.పి. నాయకులు నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఉంటుందన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసేవారికి పదవులు ఎలా ఇవ్వాలో అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుకు బాగా తెలుసునని, ఎలాంటి గ్రూపులు లేకుండా ఐకమత్యంగా పని చేసి 2024లో చంద్రబాబును సి.యం.ను చేద్దామన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు ఇటిగ్రేటెడ్ శిక్షణా కార్యక్రమంలో ఆర్‌టిఎస్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ ముస్తఫా, ఐటిడిపి ముర్తుజావలి, మురళీ, సుధాకర్, మహమ్మద్, నాలుగు మండలాలకు చెందిన క్లస్టర్ ఇన్‌చార్జ్, యూనిట్ ఇన్‌చార్జ్ మరియు బూత్ ఇన్‌చార్జ్‌లకు పని చేసే విధానం, పని చేసేవారికి భవిషత్తు ఫలితాలు గుర్తించే విధానం, ఓటరు వెరిఫికేషన్ ఫేస్-2 వరకు పూర్తి చేయడం,కొత్త ఓటు నమోదు కార్యక్రమం, హౌస్ మ్యాపింగ్ చేసే పద్దతి వంటి పలు అంశాలపై శిక్షణ నిర్వహించారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు పల్లె రఘురామిరెడ్డి, గుండం రమణారెడ్డి, షకీల్ అహ్మద్, కాకరవాడ చిన్న వెంకటస్వామి, కడియం వెంకటేశ్వర్లు, జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ డిఎస్పీగా వెంకటరామయ్య



**ఉయ్యలవాడ, ఏప్రిల్ 26, ప్రభాత వార్త:** ఆళ్లగడ్డ డిఎస్పీగా వెంకటరామ య్యను నియమిస్తు ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రవ్యాప్తం గా 77 మంది డిఎస్పీలను బదిలీ చేస్తు పోస్టింగ్‌లను ఇస్తు రాష్ట్ర డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డి ఉత్తర్వులు జారీచే శారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ డి ఎస్పీగా పనిచేస్తున్న ఐ సుధాకర్‌రెడ్డిని తిరుపతి స్పెషల్ బ్రాంచి డిఎస్పీగా బదిలీ చేశారు. ఆయన స్థానంలో కర్నూలు దిశ డిఎస్పీగా పనిచేస్తున్న వెంకటరామయ్యను ఆళ్లగడ్డ డిఎస్పీగా నియమిస్తున్నట్లు అదేశాలు జారీచేయడం జరిగింది. గతంలో ఆయన ఆళ్లగడ్డలో సిఐగా పనిచేశారు. త్వరలో ఆయన ఇక్కడ డిఎస్పీగా బాధ్యతలు తీసుకోనున్నారు.

# సంతెకూడ్లూరులో గడప గడపకు మన ప్రభుత్వం



**ఆదోని రూరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంతెకూడ్లూరు గ్రామంలో బుధవారం ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి గడప గడపకు మనప్రభుత్వం మరియు మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే సాయి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఎండను సైతం లెక్కచేయకుండ నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా.. లేదా.. గ్రామంలో మంచినీరు,వీధి దీపాలు,డ్రైనేజీ,రోడ్లు తదితర సమస్యలను అడగడం జరిగింది. ఈ సందర్బంగా ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ గ్రామంలో సచివాలయ నిధుల ద్వారా ఎస్‌సి కాలనీలో రూ.20లక్షలతో డ్రైనేజీ కాలువలు,సిసిరోడ్డు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామస్తులు విద్యుత్ స్థంబాలు లేవని అడిగిన వెంటనే ఆ గ్రామానికి 5స్థంబాలను మంజూరు చేయించారు. విద్యుత్ అధికారులు తీగలను మార్చాలని చెప్పారు. అలాగే నీటి సమస్య ఉందని చెప్పగా రూ.2లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారి నాగమల్లయ్యకు ఆదేశించారు. గ్రామంలోని సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా గ్రామంలో అన్ని సమస్యలు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు గురునాథ్‌రెడ్డి,మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప,వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు మంజుల,రేణుక,మున్సిపల్ చైర్మన్ బోయ శాంత,ఎంపిపి బడాయి దానమ్మ,పంపాపతి,సర్పంచ్ ధనలక్ష్మి,ఎంపిటిసి కనకమ్మ,ఎంపిడిఓ గీతావాణి,తహశీల్దార్ వెంకటలక్ష్మి,రెవెన్యూ అధికారి పెద్దయ్య,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నాగమల్లయ్య,ఈఓఆర్‌డి జనార్థన్, హౌసింగ్ అధికారి తిప్పన్న,మహిళా నాయకురాలు శ్రీలక్ష్మి,కల్పవల్లి,సీనియర్ నాయకులు ప్రతాప్‌రెడ్డి బ్రదర్స్ నాగరాజు,మధు,వీరభద్రప్ప,నకాతే శ్యామ్, వేణుగోపాల్‌రెడ్డి,గోవర్ధన్‌రెడ్డి,వల్లభాయ్ తాత,శంకర్‌రెడ్డి,రవికుమార్,తిక్క హనుమంతప్ప,దస్తగిరినాయుడు,చిన్న ఈరన్న,సచివాలయ తదితులున్నారు.

### ముఖ్యమంత్రి సహాయ సహకారాలతోనే మండలంలోని
# పంచాయతీలకు జిల్లా,రాష్ట్రస్థాయి అవార్డులు



**బనగానపల్లె,ఏప్రిల్26,ప్రభాతవార్త:** పట్టణంలోని పొదుపు భవనంలో బనగానపల్లె మండల ఎంపిడివో ఏ.శివరామయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డిని, ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికైన సర్పంచ్‌లకు,గ్రామ కార్యదర్శులకు సన్మాన కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ఈ సందర్భంగా బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె మండలంలోని ఐదు ఉత్తమ గ్రామ పంచాయతీలుగా ఎన్నికకావడానికి మరియు రాష్ట్ర గ్రామ పంచాయతీ అవార్డు రావడానికి స్థానిక ఎంపిడివో ఏ.శివరామయ్య కృషి ఎనలేనిదని ఆయన కొనియాడారు.గ్రామ సచివాలయ సిబ్బందితో విధులు నిర్వహించుకోవడం ఎంపిడివో శివరామయ్య సహాయ సహకారాలు అందించి నేడు రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీగా పేరు నిలబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరు కూడా ఉత్తమ అవార్డులు రావడానికి కృషి చేయలని ఇతర గ్రామ పంచాయతీ సర్పంచ్‌లకు,కార్యదర్శులకు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలతోనే ఉత్తమ గ్రామ పంచాయతీలుగా తమ నియోజకవర్గంలో రావడం జరిగిందని ఆయన తెలిపారు. అలాగే జీఎం టాకీస్ నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు ఉన్న ప్రధాన రహదారిని రూ.8కోట్లతో రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టడం జరిగిందని అందులో భాగంగానే పనులు త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సహాయ సహకారాలతో బనగానపల్లె నియోజకవర్గం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని సంక్షేమంతోపాటు అభివృద్ధిని ప్రధానంగా చూస్తూ ముందుకు తీసుకువెలుతున్న నాయకుడు మన ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి గుండం శేషిరెడ్డి,కుర్ణి సంఘం రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ మెటికెల శ్యామలాదేవి,జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన సంఘం అధ్యక్షులు గుండం నాగేశ్వరెడ్డి,బనగానపల్లె మండల జెడ్పీటీసీ సుబ్బలక్ష్మమ్మ,మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ,మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెనమ్మ,మార్కెట్‌యార్డు ఉపాధ్యక్షులు సన్నల జనార్ధన్‌రెడ్డి, బనగానపల్లె పట్టణ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, పలుకూరు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోనేటి సుమలత,రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ లక్ష్మిదేవి,బనగానపల్లె పట్టణ ఆర్యవైశ్యులు డాక్టర్ రవికుమార్,గాధంశెట్టి వేణుగోపాల్,బనగానపల్లె పట్టణ 4వ ఎంపిటిసి సభ్యురాలు ఖాతున్‌బీ,కోఆప్షన్‌మెంబర్ అనిల్,యాగంటిపల్లె సర్పంచ్ బండి వరలక్ష్మి,కొత్తపేట సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ,వైఎస్సార్‌సీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్,అత్తార్ జాహీద్ హుస్సేన్,బండి బ్రహ్మానందరెడ్డి,కైప ప్రతాప్‌రెడ్డి,ఎర్రగుడి రామసుబ్బారెడ్డి,6వ వార్డు మెంబర్ కుమ్మరి సురేష్,మండి మర్చంట్ అసోసియేషన్ చక్రపాణి,డాక్టర్ మహమ్మద్ హుస్సేన్,తిమ్మాపురం అల్లె సురేష్‌రెడ్డి,టంగుటూరు లింగాల పెద్దశివారెడ్డి,గాలి హనుమంతరెడ్డి,వంగల సురేష్ కుమార్‌రెడ్డి,నందివర్గం శేఖర్‌రెడ్డి,పీఆర్ వెంకటేశ్వరరెడ్డి,రామతీర్థం సర్పంచ్ సురేష్ నాయుడు,వెంకటాపురం సర్పంచ్ తూర్పింటి శ్రీనివాసరెడ్డి,కోడూరు రామచంద్రారెడ్డి,భానుముక్కల సొసైటీ చైర్మన్ నీలి శ్రీనివాసులు,సూరా కిషోర్,నామాల మహేష్,కాపులపల్లె పుల్లయ్య,మిట్టపల్లె రామకృష్ణారెడ్డి, పాతపాడు శివశంకర్‌రెడ్డి,పాతపాడు ఎంపిటిసి బెడదల రామేశ్వరరెడ్డి, తమ్మడపల్లె సర్పంచ్ వెంకట్రామిరెడ్డి,చిన్నస్వామి,చెర్లొకొత్తూరు సర్పంచ్ చెన్నపురెడ్డి,గ్రామ సచివాలయ కార్యదర్శులు,వైసీపీ నాయకులు, కార్యకర్తలు,మండల అధికారులు,వలంటీర్లు,ఎస్ఐలు వీరాంజనేయులు, నవీన్‌బాబు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీ మారెమ్మ అవ్వ దేవర..
### - మంత్రి గుమ్మనూరు జయరాం



**ఆలూరు,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. బుధవారం ఆలూరు నియోజకవర్గంలోని చిప్పగిరి మండలంలో మంత్రి స్వగ్రామమైన గుమ్మనూరు గ్రామంలో శ్రీ మారెమ్మ అవ్వ గ్రామ దేవర సందర్బంగా మంత్రి గుమ్మనూరు జయరాం, సోదరులు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు,మంత్రి తనయుడు గుమ్మనూరు ఈశ్వర్,ఆలూరు మార్కెట్‌యార్డు నూతన చైర్మన్ గుమ్మనూరు నారాయణలతో కలిసి మారెమ్మ అవ్వ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ తమ స్వగ్రామమైన గుమ్మనూరులో గత మూడురోజులుగా పండుగ వాతావరణం నెలకొందన్నారు. గ్రామ ఇలవేల్పు అయిన గుమ్మనూరు బసవేశ్వర స్వామి రథోత్సవం మరియు గ్రామ దేవత అయిన మారెమ్మ అవ్వ దేవర కార్యక్రమం జరుగుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గ్రామంలోని ప్రతి ఇంట్లో బంధువులు,ఆత్మీయులు,నాయకులు,ఆడపిల్లలతో అందరు పట్టణ,ఇతర గ్రామాల నుంచి గ్రామానికి వచ్చి శ్రీ మారెమ్మ అవ్వను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో చిప్పగిరి ఎంపిపి హేమలత భర్త,వైకాపా నాయకుడు మారయ్య,గూళ్యం బసవరాజు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే అవినీతి,భూకబ్జాలు మానుకుని
# అభివృద్దిపై దృష్టి సారించాలి
### - మాజీ టిడిపి ఇంచార్జ్,రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ మెంబర్ గుడిసె కృష్ణమ్మ



**ఆదోని రూరల్,ఏప్రిల్ 26,ప్రభాతవార్త :** ఎమ్మెల్యే అవినీతి,భూకబ్జాలు మానుకుని ఆదోని నియోజకవర్గ అభివృద్దిపై దృష్టి సారించాలని మాజీ టిడిపి ఇంచార్జ్,రాష్ట్ర ఫుడ్ కమీషన్ మాజీ మెంబర్ గుడిసె కృష్ణ మ్మ హితవు పలికారు. ఆదోనిలో యువగళం పాదయాత్ర విజయవంతం చేసినందు కు తెదేపా నాయకులు, కార్యకర్తలు,ఎన్‌టి ఆర్ అభిమానులకు ఆమె ప్రత్యేక ధన్యవా దాలు తెలియజేశారు. ఈ సందర్బంగా గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ఆదోనిలో అనేక సమస్యలు నారా లోకేష్ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా మహిళలు పెద్దఎత్తున వచ్చి తమ సమస్యలను నారా లోకేష్ దృష్టికి తీసుకురావడం జరిగింది. అలాగే నీటి సమస్య,గ్రామాల్లో అయితే డ్రైనేజీలు,నిత్యావసర సరుకుల ధరలు పెరగడం దాని గురించి కొన్ని చోట్ల మహిళలు అయితే ఒంటరి మహిళలకు పెన్షన్ రావట్లేదని నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. బైపాస్ సమస్య కూడా నారా లోకేష్‌కు తెలియజేశారన్నారు. వివిధ వర్గాలకు చెందిన వారందరు కూడా తమ తమ సమస్యలపైన నారా లోకేష్‌కి వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలన్నింటినీ కూడా నారా లోకేష్ సావధానంగా విని అధికారంలోకి వచ్చిన వెంటనే ఖచ్చితంగా చేస్తామని చెప్పారన్నారు. వైకాపా హయాంలో బిసిలకు ఒరిగిందేమీ లేదని ఎందుకంటే 56కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసి వాటిలో నిధులు లేకుండ కేవలం నామమాత్రపు గానే కార్పొరేషన్లు పెట్టడం జగన్‌కే చెల్లుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వ హయాంలో అనేక మంది బిసిలకు ఆదరణ పథకం కింద పనిముట్లు,కార్పొరేషన్ లోన్లు మంజూరు చేసి బిసిలను ఆర్థికంగా ఆదుకోవడం జరిగిందన్నారు. ఆదోనిలో ట్రాఫిక్ సమస్య,బైపాస్ రహదారి,నీటి సమస్య,ప్రభుత్వ డిగ్రీ కళాశాల,షాదీఖానా తదితర సమస్యలపై నారా లోకేష్ మాట్లాడడం జరిగిందన్నారు. అలాగే ఎమ్మెల్యే అవినీతి,భూ కబ్జాల గురించి మాట్లాడారని ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే అవినీతి,భూకబ్జాలు మాని ఆదోని అభివృద్ధిపై దృష్టి పెడితే బాగుంటుందన్నారు.

## 8వ వార్డులో పర్యటించిన టిజి భరత్



**కర్నూలు న్యూసిటి, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కర్నూలు నియోజకవర్గంలోని 8వవార్డు దండేగిరి వీధుల్లో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ టిజి భరత్ పర్యటించారు వీధుల్లో తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు వృద్దులు, అప్యాయంగా పలకరిస్తు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు ప్రజలు టిజి భరత్‌కు సమస్యలను వివరించారు. పారిశుద్ద్యపనులు నుంచి చెత్త పన్ను వరకు నిత్యావసర ధరలు పెరుగుదలపై టిజి భరత్‌కు తెలిపారు. సరైన నాయకుడు ఉంటే ప్రజలకు ఇబ్బందులు ఉండవని రాబోయే ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే సమస్యలు లేకుండా చుసుకుంటానని ప్రజలకు హామి ఇచ్చారు. కర్నూలుకే పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఐదు సంవత్సరాలకు ఒకసారి వచ్చే ఓటును అలోచించి ఓట్లు వేయాలన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ పరమేష్, టిడిపి నాయకులు గున్నా మార్క్, రవి, నాగార్జున, కస్తూరి వెంకటేశ్వర్లు, మంజు, మహానంది, రమేష్, జగన్నాథం, మద్దిలేటి, శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయం అకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు



**నంద్యాల, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** జిల్లాలోని అన్నిసచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 5 గంటల వరకు స్పందన కార్యక్రమాన్ని తప్పనిసరిగా నిర్వహించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని సాధిక్ నగర్‌లో ఉన్న 29వ వార్డు సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో ఏవరేవరు ఏఏ విధులు నిర్వహిస్తున్నారో రిజిష్టర్‌లో నమోదు చేయాలన్నారు. స్వీకరించిన స్పందన అర్జీలను నాణ్యతగా పరిశీలించాలన్నారు. ఆర్జీదారుల సమస్యలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా పరిశీలించాలన్నారు. సరైన రీతిలో పరిష్కారం చూపకపోతే మళ్లి మళ్లి రీ ఓపెన్ అవుతాయని పేర్కొన్నారు. విధుల పట్ల అంకితాభావంతో పనిచేయాలని ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. కమిషనర్ రవిచంద్రారెడ్డి, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం పాదయాత్ర స్పందన
### - ఎమ్మెల్యే గుండెల్లో రైళ్లు - నంద్యాల్లో టిడిపి హయాంలోనే అభివృద్ది - చర్చకు సిద్దమా
### - మాజీ ఎమ్మెల్యే భూమా



**నంద్యాల విద్య, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** టిడిపి రాష్ట్ర కార్యదర్శి యువ నాయకుడు నారా లోకేష్ యువగళం పాదయాత్రకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన చూసి ఎమ్మెల్యేల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని మెడికల్ కళాశాలకు ఏవరు అడ్డుపడలేదని అక్కడ మీ సొంత భూముల కోసం అర్ఎఆర్ఎస్ స్థానంలో కళాశాలను ఏర్పాటు చేసుకున్నారని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. బుధవారం తులసివనంలోని టిడిపి కార్యాలయంలో విలేఖరుల సమవేశం నిర్వహించారు. నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అపద్దాలు మాట్లాడడం మానుకోవాలని నోరు తెరిస్తే అపద్దాలు మాట్లాడడం, మా హయాంలో మెడికల్ కళాశాల వచ్చిందని గొప్పలుచెప్పుకోవడం తప్పా ఏమి సాధిచారని పేర్కొన్నారు. నంద్యాల పట్టణంలో టిడిపి ప్రభుత్వ హయాంలో రోడ్ల వెడెల్పు కార్యక్రమం మోడల్ స్కూల్ అభివృద్ధి, అన్న క్యాంటిన్లు, నందమూరినగర్ బ్రిడ్జి, అమృత్ పథకం వంటి పథకాలను టిడిపి హయాంలోనే పూర్తిచేశామన్నారు. ప్రజలకు తెలుసని మీరు మాయమాటలు చెబితే నమ్మెపరిస్థితుల్లో లేరన్నారు. మున్సిపాలిటిలో అధికారుల తీరు హాస్యాస్పదంగా ఉందని ఒక వ్యక్తి నీటి కోసం కమిషనరుతో మాట్లాడితే ఆయన మాట్లాడిన విధానం దిగజారుడు తనంగా ఉందన్నారు. పట్టణంలో తాగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని కుక్కలు, పందులు, పశువులు రోడ్లమీద ఉన్నప్పటికి ఏవరు పట్టించుకోవడం లేదన్నారు. నంద్యాల్లో లోకేష్ వచ్చినప్పుడు సెల్ఫీలు ఎక్కడ దిగాలో చుద్దువుగానీలే అంటూ చురక అంటించారు. మెడికల్ కళాశాల పక్కనే సెల్ఫీదిగితే మీ స్థలాలు కూడ పడతాయని పేర్కొన్నారు. టిడిపి పార్టీ మీద అబండాలు వేయడం తగదని పట్టణంలో భూమా నాగిరెడ్డి ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆటోనగర్‌లో ఇంటిస్థలాలు ఇచ్చారని సలీంనగర్, పట్టణంలో రూ.42 కోట్లతో ఇంటర్నల్‌రోడ్లు వేశామని పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాబువలి, కొమ్ము శ్రీహరి, చలపతి, ఆర్ రామిరెడ్డి, చింతకుంట్ల విశ్వంతో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో వాడవాడల అభివృద్ది
### - అభివృద్ధిపై లోకేష్ తప్పుదోవ




**నంద్యాల క్రైం, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాలనలో వాడ వాడలా అభివృద్ధి జరుగుతుందని ఆయన కుమారుడు నారా లోకేష్ అభివృద్ధిపై తప్పుదోవ పట్టిస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. నూతన జిల్లాగా ఏర్పడిన నంద్యాలలో అభివృద్ధి పనులు శరవేగంగా నిర్వహిస్తున్నామన్నారు. బుధవారం ఆటోనగర్ సమీపంలో రూ.24 లక్షలతో ఏర్పాటుచేసిన సుందరమైన పార్కును అయన ప్రారంభించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రశాంతవాతావరణంలో అహ్లాదకరమైన సౌకర్యాలతోల పార్కులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే నంద్యాలలో పలు పార్కులను పూర్తిఅయి ప్రారంభించామన్నారు. నేటి నుంచి పార్కులను ప్రజలకు అంకితం చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో నంద్యాలలో పార్కులను రోడ్డు నిర్మాణాలను పూర్తిచేస్తామని తెలిపారు. ఆటోనగర్ అసోసియేషన్ ప్రతినిధులు, జాకీర్, మాజీ కౌన్సిలర్ జాకీర్ వుశేన్, వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, ప్రతాపరెడ్డి, డిఇ జయభారత్‌రెడ్డి,వెంకటేశ్వర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.